1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

సోమవారం | ఏప్రిల్ 22, 2024 | www.navatelangana.com

భువనగిరికి బయల్దేరిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నకిరేకల్



కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి చామల కిరణ్‌కు మార్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా ఆదివారం నకిరేకల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భువనగిరికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

వివాహ వేడుకలో ఎంపీపీ, మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో శనివారం రాత్రి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి బుచ్చయ్య, యాదమ్మల కుమార్తె బొడ్డుపల్లి అశ్విని వివాహ ప్రదాన వేడుకల్లో కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, దేవరకొండ మున్సిపల్ చైర్మెన్ అలంపల్లి నరసింహులు ముఖ్య అతిథులుగా హాజరై వధువుపై అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, గుమ్మడవెల్లి మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి సైదులు, మాజీ సర్పంచ్ పంగ మల్లయ్య, గ్రామస్తులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

కూల్ డ్రింక్స్ మానండి.. సహజ పానీయాలు సేవించండి

- జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



నేటి సమాజంలో అత్యధిక శాతం ప్రజలు కూల్‌డ్రింక్స్ తాగడం ద్వారా ఆరోగ్యాలని నాశనం చేసుకుంటున్నారని కూల్‌డ్రింక్స్ మాని సహజపానియాలు సేవించాలని జన విజ్ఞాన వేదిక పిలుపునిచ్చింది.తిప్పర్తి మండల మహాసభ సందర్భంగా ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి హాని చేసే కూల్‌డ్రింక్స్ మాని సహజసిద్ధంగా దొరికే పానీయాలను సేవించాలని, ఉష్ణోగ్రత పెరుగుతున్న సందర్భంగా కొన్ని కంపెనీలు చేస్తున్న ప్రకటనలు చూసి ప్రజలు ప్రలోభాలకు గురై కూల్‌డ్రింక్స్ తాగుతున్నారని,తద్వారా అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని బోన్స్ వీక్‌కావడం, గ్యాస్టిక్ ప్రాబ్లమ్స్ రావడం జ్ఞాపకశక్తి కోల్పోవడం, చర్మ సమస్యలు రావడం ఇలాంటి అనేక సైడ్ ఎఫెక్ట్స్‌తో ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.సహజంగా దొరికే కొబ్బరి నీళు ,, చెరుకు రసం, పండ్ల రసాలను, మజ్జిగ నిమ్మరసం తాగాలని పిలుపునిచ్చారు.జన విజ్ఞాన వేదిక ప్రజల్లో దాగి ఉన్న మూఢనమ్మకాలను పోగోడుతూ ప్రజల్లో సైన్స్‌ను డెవలప్మెంట్ చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని, నేడు ప్రజలు మూఢనమ్మకాల బారిన పడి సర్వం కోల్పోతున్నారన్నారు.వారిని చైతన్యంతులను చేయడం, కోసం జన విజ్ఞాన వేదిక 35 ఏండ్లుగా పనిచేస్తుందన్నారు.విద్యార్థులను, యువకులను చైతన్యవంతం చేయడం కోసం అనేక సదస్సులు సైన్స్ క్యాంపులు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా రెండేండ్లకోసారి జరిగే మండల మహాసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మండలవ్యాప్తంగా అనేక గ్రామాలలో ఇంకా మూఢనమ్మకాలు ఉన్నాయని, వాటిని రూపుమాపడం కోసం కమిటీ నిరంతరంగా కృషి చేయాలన్నారు.రానున్న కాలంలో విద్యార్థులు, యువకులు, మేధావులు, ఉపాధ్యాయులు వైద్యులను కలుపుకొని పోయి గ్రామాలలో ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను, అశాస్త్రీతను పోగొట్టి సైన్స్ టెంపర్ ని డెవలప్మెంట్ చేయడం కోసం ఈ కమిటీ కృషి చేయాలన్నారు. నేడు అనేక గ్రామాలలో బాణామతి, క్షుద్రపూజలు, దేవుళ్ళ పేరుతో ప్రజలని మోసం చేసేవారు రోజురోజుకు పెరిగిపోతున్నారన్నారు.వారిని కట్టడి చేయడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.చదువుకున్న యువకులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు మూఢనమ్మకాల్ని పోగొట్టడం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞానవేదిక జిల్లా ఉపాధ్యక్షులు జంజరాల సైదులు, జిల్లా నాయకురాలు బైరిగౌతమి,నూతనంగాఎన్నుకోబడిన కమిటీ సభ్యులు గౌరవ అధ్యక్షులు డాక్టర్ రత్నం,మండల అధ్యక్షులు పిజె. విజయ్‌ప్రసాద్,తిప్పర్తి మండల కార్యదర్శి ఎండి. రషీద్, కమిటీ సభ్యులు మహేష్, జానకమ్మ, లింగరాజు, సతీష్,రాకేష్‌రెడ్డి, సైదులు, విజయ్‌కుమార్, మల్లేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

మానిటరింగ్ కమిటీ ముందస్తు అనుమతి తప్పనిసరి

- 24 గంటలు ముందు దరఖాస్తు చేసుకోవాలి
- కలెక్టరేట్ హరిచందన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



లోకసభ ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియాలో రాజకీయ ప్రకటనల ప్రచారం కోసం ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) ముందస్తు అనుమతిని తీసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోషల్ మీడియా (వాట్సాప్, ట్విట్టర్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్) తో పాటు, ఎలక్ట్రానిక్ మీడియా,స్థానిక కేబుల్ ఛానల్లు, ఎఫ్‌ఎం రేడియో, ఇతర ఆన్లైన్ మీడియా, బల్క్ ఎస్ఎంఎస్ లు,వీడియో మెసేజ్ లు, సినిమా థియేటర్లలో అడ్వర్టైజ్మెంట్లకు, అలాగే కరపత్రాల ముద్రణకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తప్పనిసరిగా ఎంసీఎంసీ ముందస్తు అనుమతిని తీసుకోవాలని తెలిపారు. ఇందుకోసం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యా లయంలో మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియాలో రాజకీయ ప్రకటనల ప్రసారం కోసం పోటీలో ఉన్న అభ్యర్థులు 24 గంటలు ముందు ఎంసీఎంసీకి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎన్నికల ప్రచార కరపత్రాలలో తప్పనిసరిగా ప్రచురణకర్త పేరు, చిరునామా, ప్రింటర్ పేరు ఉండాలని, ఈ కరపత్రాలు ఎవరికి వ్యతిరేకంగా ఉండకూడదని, అంతేకాక ఏదైనా కులం, మతానికి అనుకూలంగా కానీ, కోర్టు కేసులకు సంబంధించిన అంశాలు లేకుండా 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 127(A) నియమ నిబంధనలను పాటిస్తూ ప్రచురి ంచాలని తెలిపారు. ఒకవేళ ఎవరైనా 1951 ప్రజా ప్రాతినిధ్యచట్టంలోని నిబంధనలను ఉల్లంఘించి కరపత్రాలను ముద్రించి నట్లయితే సంబంధిత ప్రచుం ణకర్తను ప్రాసిక్యూట్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.



నామినేషన్‌కు బయల్దేరిన కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-చండూరు

భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆదివారం నామినేషన్ వేస్తున్న సందర్భంగా చండూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులు కురిమి ఓంకారం, పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ పట్టణంలో ర్యాలీ నిర్వహించి, కాంగ్రెస్ జెండా ఊపి భువనగిరికి బయల్దేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ప్రజల పక్షాన పార్లమెంట్‌లో మాట్లాడేది దమ్మున్న నాయకుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.అలాంటి వ్యక్తిని పార్లమెంట్‌కు పంపితే ప్రజా సమస్యలపై నిలదీస్తారని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని, ఏది ఏమైనాఈ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో కలిమికుండా జనార్దన్,, గండూరి జనార్దన్,నల్లగంటి మల్లేష్, సంకోజ్ బ్రహ్మం, కల్లెట్ల మారయ్య,ఇరిగి వెంకటేశం, పాండు,రావిరాల రాజు తదితరులు పాల్గొన్నారు.

కూలీ కుటుంబానికి యువత చేయూత



నవతెలంగాణ-నల్లగొండటౌన్

వడదెబ్బకు మృతి చెందిన వ్యవసాయ కూలీ కుటుంబానికి యువత చేయూ తనంది ంచారు. నల్గొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన గన్నేపాక కొండయ్య(48)కి వడదెబ్బ తగిలి ఇటీవల మరణించాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. వారి కుటుంబం రోజూ కూలీ చేస్తేనే పూట గడిచే పరిస్థితి ఉండడంతో ఇంటికి పెద్దదిక్కును కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇది గమనించి వారి ఆర్థిక దీనస్థితి చూసి మానవతా దృక్పథంతో స్పందించి గ్రామ యువకులు డాక్టర్ రామాచారి, కాశిమల్ల విజయ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజాలందరి సహాయ సహకారాలతో రూ.26000 నగదు, 25 కేజీల బియ్యాన్ని మృతుని భార్య చిట్టెమ్మ కుమారులు లవ, కుశలకు ఆదివారం అందించారు.

5 న్యాయ సూత్రాలతో మేనిఫెస్టో కరపత్రం విడుదల

నవతెలంగాణ-దేవరకొండ



పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఐదు న్యాయ సూత్రాలతో కూడిన మేనిఫెస్టో కరపత్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ విడుదల చేశారు. పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో యువజన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయ సూత్రాలతో కూడిన మేనిఫెస్టో కరపత్రాన్ని గడప గడపకు వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేలా ప్రచారం చేయాలని సూచించారు. రాష్ట్రంతో పాటు కేంద్రంలో కూడా సోనియమ్మ ప్రభుత్వం ఉంటే మరింత రాష్ట్రాన్ని దేశాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడం శులభంస అవుతుందన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా కుర్చీలో కూర్చుంటే చెప్పిన హామీలు అమలు పరుస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాత్రి,పగలు,శ్రమించి,కష్టపడి చేసిన విధంగా పార్లమెంటు ఎన్నికల్లో ప్రచారం చేసి రఘువీర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్గొండ పార్లమెంట్ ఇంచార్జి కోర్ర రాంసింగ్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మి,జిల్లా ఉపాధ్యక్షుడు జయంత్ రెడ్డి, విజయ్, సతీష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

జహంగీర్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం



నార్కట్‌పల్లి...

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌కు ఓటేసి గెలిపించాలని కోరుతూ ఆదివారం నార్కట్‌పల్లి పట్టణంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌ఆర్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల కోసం సాగు, తాగు నీరందించాలని కోరారు. పిలాయి పల్లి, ధర్మారెడ్డి కాలువలు పూర్తి చేయాలని కోరుతూ జహంగీర్ ఆధ్వర్యంలో పోరాటం చేసింది కమ్యూనిస్టులేనన్నారు.నార్కట్‌పల్లి ఆర్టీసీ బస్‌డిపో ఇక్కడ నుంచి ఎత్తి వేయాలని కొన్ని ప్రభుత్వాలు చూస్తే డిపో నార్కట్‌పల్లిలోనే ఉండాలని, ఇది జాతీయ రహదారికి సెంటర్‌లో ఉంటుందని డిపో కోసం పోరాటం చేసింది కూడా కమ్యూనిస్టులేనన్నారు.ఈ పోరాటంలో కేసుల పాలైంది కూడా కమ్యూనిస్టులేనన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం కమ్యూనిస్టుల పాత్ర ఎనలేనిది చెప్పారు.ఈ కార్యక్రమంలో సీపీఐఎం మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న, టౌన్ కార్యదర్శి ఆమనగంటి ఐలయ్య మంద గోపాల్‌తదితరులు పాల్గొన్నారు.



చిట్యాలటౌన్....

చిట్యాలటౌన్: చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలిమినేడు ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం నలగొండ జిల్లా ఉపాధ్యక్షులు దేశబోయిన స్వరూప నర్సింహ,సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి పంది నరేష్, నాయకులు నాతి కిరణ్‌కుమార్, ఆరూరి శంభయ్య, గోలి సాయికిరణ్, కూరాకుల బాలు, ఆరూరి పవన్ పాల్గొన్నారు. చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపుకై ఇంటింటి ప్రచారం నిర్వహి ంచారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి ఆరూరి శ్రీను మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతున్న జహంగీర్‌ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మెట్టు నర్సింహా, మాజీ ఉప సర్పంచ్,గ్రామ కార్యదర్శి మెట్టు పరమేష్, మాజీ వార్డు సభ్యులు భాతరాజు శిల్పగోపాల్, భాతరాజు లాలు, ఎర్రగోని మల్లేష్, మెట్టుబలరాం, మెట్టు మల్లేష్, మెట్టు కర్రాములు, భాతరాజు లావణ్య, మెట్టు సంధ్య, జక్కుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా కార్మిక, రైతు పక్షపాతి జహంగీర్‌ను పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు.చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కార్మిక, రైతు అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి జహంగీర్‌ను పార్లమెంట్‌కు పంపించాలని కోరారు.ఏళ్ళ మారయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు అక్కెనపల్లి నాగయ్య,కల్లూరి నారాయణరెడ్డి, బండారు శంకరయ్య,జడల మల్లేశం,బాతుక మల్లారెడ్డి,గుడిసె నాగయ్య లెనిన్, ఐలయ్య, నర్సింహ, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన

- శిల్గాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 22 మందికి గురుకులాల్లో సీట్లు

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండల పరిధిలోని శిల్గాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన చేస్తున్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ ఆ పాఠశాల విద్యార్థులు గత ఐదారు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం 15 మందికి తగ్గకుండా గురుకుల సీట్లు సాధిస్తున్నారు. ఈ ఏడాది నిర్వహించిన గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలవగా శిల్గాపూర్ ప్రాథమిక పాఠశాల నుండి 25 మంది విద్యార్థులకు గాను 22 మంది విద్యార్థులు సర్వేల్, నాగార్జునసాగర్, గంధంవారిగూడెం వంటి ప్రముఖ గురుకుల విద్యాసంస్థలలో సీట్లు సాధించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు .ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కేవలం ఆ గ్రామ విద్యార్థులే కాకుండా పక్క గ్రామాలైన అంజనేయ తండా, పుల్లారెడ్డిగూడెం, వీర్లగడ్డ తండా,పేరూరు వంటి నాలుగు గ్రామాల నుండి రెండు ఆటోలలో వస్తున్నారు. అంతేకాకుండా అమ్మమ్మల దగ్గర ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులు కూడా పదిమందికి పైకే ఉన్నారు. వీరంతా శిల్గాపూర్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న విద్యా బోధనకు ఆకర్షితులై ఈ పాఠశాలలో వారి పిల్లలను చేర్చారు. కరోనా సమయంలో వీధివీధిలో విద్య పేరుతో చదువు నేర్పించిన సందర్భంలో అప్పటి విద్యాశాఖ మంత్రి కూడా స్వయంగా ఆ పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. ప్రభుత్వం కూడా ఈ విధంగా రెండు మూడు గ్రామాల పాఠశాలను కలిపి ఒకే దగ్గర ఏర్పాటు చేసి, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా చూస్తే ఇలాంటి విద్యా బోధన జరిగి ప్రభుత్వ పాఠశాలలు మెరుగుపడతాయని గ్రామస్తులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్టెబోయిన సైదయ్య, ఉపాధ్యాయులు శివప్రసాద్, ఎరనాగుల సైదులు, శిరీష, కల్పన, వసంత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వీరమ్మ, గ్రామస్తులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఆర్టీసీ అధికారుల వేధింపులు నిజం కాదు

- టీఎస్ ఆర్టీసీ ఎఆర్ఓ ప్రకటన

నవతెలంగాణ-దేవరకొండ

నల్లగొండ జిల్లా దేవరకొండ డిపోకు చెందిన డ్రైవర్ శంకర్‌కు సెలవు మంజూరు చేయకుండా ఆర్టీసీ అధికారుల వేధించడం వల్లే ఆయన ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని వస్తున్న వార్తల్లో నిజం లేదని టీఎస్ ఆర్టీసీ బస్సు భవన్ పిఆర్ఓ ఆదివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. డ్రైవర్ ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఈ నెల 18, 19 తేదీల్లో విధులకు గైర్హాజరు అయ్యారని, 20న అధికారులు డ్యూటీ కేటాయించడం జరిగిందన్నారు. ఆదివారం సెలవు కావాలని డిపో అధికారులను సంప్రదించారని వాళ్ళు లీవ్ పొజిషన్ చూసి సెలవు మంజూరు చేస్తామని, సెలవు ఇవ్వబోమని చెప్పలేదన్నారు. తనకు సెలవు మంజూరు చేయకుండా అధికారులు వేధిస్తున్నారని, పురుగుల మందు తాగుతున్ననంటూ సెల్ఫీ వీడియో వాట్సాప్ గ్రూప్ ల్లో శనివారం శంకర్ షేర్ చేయడం జరిగిందన్నారు. వెంటనే డిపో అధికారులు అక్కడికి వెళ్లి ఆయనను స్థానిక ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ ఎలాంటి పురుగుల మందు తాగలేదని వైద్యులు ధ్రువీకరించిడిశ్చార్జ్ చేశారన్నారు. ప్రస్తుతం డ్రైవర్ శంకర్ తన ఇంటి వద్ద సురక్షితంగా ఉన్నారన్నారు. డ్రైవర్ శంకర్ ఉద్దేశ్యపూర్వకంగానే ఈ ఘటనకు పాల్పడ్డారని, గతంలోనూ సెలవుల విషయంలో అధికారులపై బెదిరింపులకు దిగారని,ఆయన లీవ్ రికార్డు సరిగా లేదని, గత మూడు నెలల్లో 10 సాధారణ లీవ్ లు, 20 సిక్ లీవ్ లను డ్రైవర్ శంకర్ తీసుకున్నారన్నారు.సిబ్బందికి సెలవుల మంజూరు విషయంలో నిబంధనల ప్రకారమే సంస్థ నడుచుకుంటున్నారు. లీవ్ పొజిషన్, కారణం తీవ్రతను బట్టి సెలవులను మంజూరు చేస్తారని, ఉద్దేశ్యపూర్వకంగా, సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించే ఇలాంటి ఘటనలను టీఎస్‌ఆర్టీసీ ఏమాత్రం ఉపేక్షించదన్నారు. ఇలాంటి ఘటనలపై పూర్తి స్థాయిలో విచారణ చేసి బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రజల మనిషి జహంగీర్‌ని గెలిపించండి

నవతెలంగాణ-కేతపల్లి



ప్రజల మనిషి సీపీఐ(ఎం) పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జాంగిర్ ని గెలిపించాలని సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యులు బోళ నరసింహ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొప్పోలు గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంతరం ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రజల సమస్యలపై పోరాటం చేసేటటువంటి వ్యక్తి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. ఈ దేశంలో బీజేపి నరేంద్ర మోడీ ప్రభుత్వం10 సంవత్సరాలుగా అధికారంలో ఉండి అభివృద్ధి చేయకపోగా దేశ సంపదను కార్పొరేట్ శక్తులకి తాకట్టు పెట్టింది. ఈ ఎన్నికలలో ప్రజల ముందుకు పోయి చెప్పుకోవడానికి చేసినటువంటి అభివృద్ధి ఏమి లేక ప్రజలలో కులమత భావాలను రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ధి పొందాలని ప్రయత్నం చేస్తా ఉంది బీజేపి గెలిస్తే ఈ దేశ ప్రజలకి భవిష్యత్ తరాలకి తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉంది అందుకే ఈ ఎన్నికల్లోబీజెపి పార్టీకి తగిన గుణపాఠం చెప్పి ప్రజలు ఎన్నికల్లో ఓడించాలని ప్రజల మనిషి జహంగీర్ గారిని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూరుద్ సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు లక్కపాక రాజు మండల నాయకులు కర్ర బాలయ్య శ్రీపతి వెంకన్న మండల యాకోబు అయ్యన్న గాదె సత్తిరెడ్డి వెంకన్న మొదలగు వారు పాల్గొన్నారు.

సుమంగళి బంకెట్ ఫంక్షన్‌హాల్ ప్రారంభం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్‌రోడ్‌లో ఉన్నటువంటి విష్ణు కాంప్లెక్స్‌లో నూతనంగా నిర్మించిన టువంటి సుమంగళి బాంకెట్ ఏసి ఫంక్షన్ హాల్‌ను ఆదివారం మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణంలో ఇలాంటి ఫంక్షన్ హాల్ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, పిఎసిఎస్ చైర్మెన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, టీవీ ఎన్ రెడ్డి, కే లింగారెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, కంబాలపల్లి సర్వయ్య, గుర్రంపోడు ఎంపిపి మంచి కట్టి వెంకటేశ్వర్లు, ఆర్ దసురు నాయక్, చీదెళ్ల వెంకటేశ్వర్లు లలిత, మనోజ్ కుమార్, సముద్రాల జ్ఞానేశ్వర్, వనపర్తి మురళి పద్మ, బిక్కుమల్ల ధనలక్ష్మి, ఇస్లావత్ లలిత, వెంకన్న ఆలంపల్లి ధనయ్య పాల్గొన్నారు.

నరేందర్ కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-పెద్దవూర



కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ మండలం లోని బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తుడుం నరేందర్ గత కొద్ది రోజుల క్రితం అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకుని ఆదివారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండు రంగారెడ్డి దశదిన కర్మ కార్య క్రమానికి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ శాగం శ్రావణ్ కుమార్‌రెడ్డి, చింతపల్లి తాజా మాజీ సర్పంచ్ ప్రభావతి సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ మాజీ తిరుమలనాథ గుడి చైర్మెన్ బుర్రి రామిరెడ్డి,గడ్డం సజ్జన్,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,వంగాల భాస్కర్ రెడ్డి, తేరా అఖిల్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టు వద్ద భారీగా నగదు పట్టివేత

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల సరిహద్దు ఈదుల పర్రెతండా వద్ద పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం ఇద్దరి వ్యక్తుల నుండి రూ. 6.29 లక్షల నగదును చెక్‌పోస్ట్‌బృందం పట్టుకుంది. ఎన్నికల సందర్భంగా చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా పాలకుర్తి గ్రామానికి చెందిన చిట్యాల వెంకన్న కారులో జాజిరెడ్డిగూడెం వెళ్తుండగా రూ.1.30లక్షలు, గుండాలనుండి తిరుమలగిరికి కారులో వస్తున్న పట్ల రమేష్ నుండి రూ.4.99లక్షల నగదును పట్టుకున్నారు. మొత్తం రూ.6,29,000 ఏలాంటి ఆధారాలు లేక పోవడంతో ఎస్ఎస్‌టిటీం లీడర్ నవీన్ కుమార్, సభ్యులు డబ్బులను స్వాధీనం చేసుకొని ఎఫ్ఎస్‌టిటీం లీడర్ శ్రీనివాస్,సభ్యులకు అప్పగించారని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.పట్టుకున్నవారిలో చెక్‌పోస్ట్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ గోపినాయక్, మల్లయ్య, కానిస్టేబుల్ సైదులు ఉన్నారు.

'మల్లేశ్ గెలుపు ఖాయం'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భువనగిరి పార్లమెంటు స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు ఖాయమని యువజన విభాగం నాయకులు పరదే సంతోష్, ఆలేరు పట్టణంలో ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన నుండి మల్లేష్ క్రియేషీలకంగా టిఆర్ఎస్ లో పని చేశారన్నారు. ప్రజల సమస్యలు తెలిసిన నాయకుడని పేర్కొన్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల, గ్రామాల అభివృద్ధి మల్లేశంతోనే సాధ్యమన్నారు. టిఆర్ఎస్ రాష్ట్ర వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు, మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, గొంగిడి సునీత ఆధ్వర్యంలో మల్లేశం గెలుపుకు కృషి చేస్తామన్నారు.

కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నూతనకల్

కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి చామలకిరణ్‌కుమార్‌రెడ్డిని కాంగ్రెస్ మండలనాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం ఐక్యతగా పని చేస్తామని తెలిపారు.ఆయన్ను కలిసిన తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు యాసముత్తారెడ్డి, నాయకులు ఉన్నారు.



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

2

సూర్యాపేట

సోమవారం | ఏప్రిల్ 22, 2024 | www.navatelangana.com

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు లింగయ్య మృతి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అయితబోయిన లింగయ్య(80) ఆదివారం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో అనారోగ్యంతో ఉండి చికిత్స పొందుతూ మృతి చెందారు.ఈయనకు నలుగురు కుమారులుఉన్నారు. పార్టీ గ్రామ కమిటీ సభ్యులుగా వెంకన్న, గ్రామ కార్యదర్శిగా అయిత బోయిన సత్యం, ఆర్టీసీ డ్రైవర్‌గా పురుషోత్తం, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులుగా రాంబాబు పనిచేస్తున్నారు. లింగయ్య అంత్యక్రియలు సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించ నున్నట్టు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ తెలిపారు.



ఎంపీ ఎన్నికల్లో చైతన్యవంతంగా ఓటు వేయాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటిరంగారెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

వచ్చే ఎంపీ ఎన్నికల్లో ప్రజలు చైతన్యవంతంగా ఆలోచించి ఓటు వేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు.ఆదివారం ఆయన పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.రాష్ట్రంలో అవకాశవాద రాజకీయాలు పెరిగిపోతున్నాయని,సంతలో సరుకులాగా ఓట్లు, సీట్లు కొనుగోలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు గమనించి ఎవరు మంచి నాయకులు, ప్రజల కోసం పనిచేసే వారు సమాజ అభివృద్ధి కొరకు పాటుపడే లౌకికవాదులను ఎన్నుకోవాలన్నారు.ఎన్నికల్లో పోటీ చేసే వారు అత్యధికులు కోటీశ్వరులని, ఎన్నికల్లో గెలిచి అధికారంలోకొచ్చిన తర్వాత రూ.కోట్లు దండుకోవడానికి కార్పోరేటర్లు పయనమ య్యారన్నారు.వీటన్నింటిని చట్టాలు ఆపలేకపోతున్నాయని, ప్రజలే వీరికి ఓటు రూపంలో గుణపాఠం చెప్పాలన్నారు.మతం పేరుతో ప్రజలను మధ్యపెట్టి దేవుళ్ళ సెంటిమెంటును ఉపయోగించుకొని ప్రజలను నమ్మగొలుపుతూ మోసం చేస్తున్నారని అధికారంలోకి వచ్చి ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. ఈ అవకాశవాద, మతతత్వ రాజకీయ నాయకులను వెనక్కు కొట్టాలన్నారు. వామపక్ష ప్రజాతంత్ర లౌకికశక్తులను ఎంపీ ఎన్నికల్లో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, హుజూర్‌నగర్,మేళ్లచెర్వు మండలాల కార్యదర్శులు పోసనబోయినహుస్సేన్, వట్టెపుసైదులు,జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాశం వెంకట నారాయణ,పురుషోత్తం, మహిళా సంఘం నాయకురాలు దుగ్గినాగమణి తదితరులు పాల్గొన్నారు.





గొర్రెల పై మున్సిపల్ ముద్ర లేకపోతే జరిమానా

- మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-సూర్యాపేట

మున్సిపల్ కబేళా నందు వెటర్నరీ డాక్టర్ పర్య వేక్షణ తదుపరి మున్సిపల్ ముద్ర గల యాట మాంసాహారాన్ని మాత్రమే విక్రయించాలని లేని పక్షంలో జరిమానా విధించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసు తెలిపారు.మున్సిపల్ కమిషనర్ ఆదేశానుసారం మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కబేళా నందు వెటర్నరి డాక్టర్ జానయ్య యాటలకు వైద్యపరీక్షలు నిర్వహించారు.అనంతరం మున్సిపల్ అధికారులు మున్సిపల్ ముద్ర వేశారు. పరీక్షల అనంతరం కోసిన యాట మాంసం మాత్రమే ప్రజలకు అమ్మాలని వ్యాపారులను కమిషనర్ ఆదేశించారు.ప్రతి ఆదివారం కబేళాలో వైద్య పరీక్షలు పూర్తయిన మాంసాన్ని ప్రజలు కొనుగోలు చేయాలన్నారు. ఎవరైనా వ్యాపారస్తులు వైద్య పరీక్షలు చేయకుండా నేరుగా అమ్మితే రూ.10వేలు జరిమానా వేయడంతో పాటు అటి మాంసంపై ఫినాయిల్ పోయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ మస్కా పురం సురేష్, బూర సతీష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, మున్సిపల్ జవాన్లు కొండేటి వెంకన్న, పరుశరాములు,పోతుగంటి వేణు, శ్రవణ్ కుమార్, కంరుద్దీన్, దండ ఉపేందర్, మహేష్, నర్సింహ,అక్బర్, విక్రం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో సీటు సాధించిన గండమల్ల దీవెన

నవతెలంగాణ-తిరుమలగిరి

ఇటీవల జరిగిన తెలంగాణ గురుకుల సెట్ 2024 ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష నందు గండమల్ల దీవెన వంద మార్కులకు గాను 90 మార్కులు సాధించి తుంగతుర్తిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మొదటి ఆప్షన్‌గా సీటు సాధించి సత్తా చాటింది. తల్లిదండ్రులు గండమల్ల వెంకన్న- దివ్య జ్యోతి మాట్లాడుతూ చిన్న మారుమూల గ్రామమైన నాగారం మండలం పేరబోయిన గూడెం నుండి తిరుమలగిరి లోని మాంటిస్సోరి విద్యాలయంలో క్రమం తప్పకొండ పాఠశాలకు వెళ్తూ శ్రద్ధగా చదువుకునేదని, చదువులో ముందంజలో ఉండేదని, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే సీటు సాధించిందని తెలిపారు.గురుకులంలో సీటు సాధించిన చిన్నారి దీవెనను పాఠశాల ఉపాధ్యాయులు,ప్రిన్సిపాల్ విపిన్‌కుమార్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.





నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసేది కమ్యూనిస్టులే

నవతెలంగాణ-చిలుకూరు

దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా నమ్మిన సిద్ధాంతాల కోసం పనిచేసేది కమ్యూనిస్టులేనని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ఆర్లగూడెం గ్రామానికి చెందిన్ గొర్రె గురవయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మండవవెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు రెమిడ్యాల రాజు, కాంగ్రెస్ మాజీ సర్పంచ్ అల్లి వీరబాబు,ఎస్‌కె.సహాయబలి, కాంపాటి వెంకటయ్య పాల్గొన్నారు.

అధికారి రాడు.. సమస్య తీరదు..?

- ఆగమవుతున్న పంచాయతీ పాలన
- సతమతమవుతున్న పంచాయతీ ప్రత్యేక అధికారులు
- గ్రామ పాలనతో సంబంధం లేని శాఖల అధికారులు
- ఇటు మాతృశాఖకు అటు అదనపు బాధ్యతలకు న్యాయం చేయలేని వైనం
- సవాల్‌గా మారిన నీటి ఎద్దడి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



గ్రామ పంచాయతీల పాలకవర్గల పదవి కాలం రెండు నెలలకింద ముగియగా ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేకపోవడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. జిల్లాలో 23 మండలలో మొత్తం 475 గ్రామ పంచాయతీలుండగా మండలానికి మొత్తంగా 10మంది గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు కేటాయించారు.ఈ అధికారులందరూ కూడా వివిధ ప్రభుత్వ శాఖల్లో కీలకమైన అధికారులే.దీంతో అటు మాతృ శాఖకు ఇటు పంచాయతీల విధులు నిర్వర్తిస్తూ సమన్యాయం చేయాల్సి ఉంటుంది.కానీ శాఖ పరమైన పనులతో ఒత్తిడిని ఎదుర్కొంటున్న వీరికి పంచాయతీల అదనపు బాధ్యతలు అప్పగించడంపై ఒత్తిడికి గురవుతున్నారు. చాలామంది ప్రత్యేక అధికారులు మండలంలో ఇన్చార్జిగానే ఉన్నారు.వీరుకి కేటాయించిన మండలంలో వారి బాధ్యత నెరవేర్చి తిరిగి శాఖపరమైన బాధ్యతలు చేపడుతూ, పంచాయతీ అధికారుల బాధ్యత సైతం నెరవేర్చాల్సి ఉంటుంది.ఒక్కొక్కరికి రెండు నుంచి మూడు వరకు పంచాయతీల బాధ్యతలు అప్పజెప్పారు.ఇన్ని శాఖాపరమైన పనులను వారికి అప్పజెప్పడంతో పంచాయతీలలో సరైన పాలన జరగడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికే చాలా మండలలోని ఉపాధి హామీ పనులలో నిర్లక్ష్యం కనిపిస్తుంది.అలాగే మొక్కల పెంపకంలో కూడా అశ్రద్ధ,నీటి ఎద్దడి సైతం ఉంది.గ్రామపంచాయతీ కార్యదర్శులు కూడా సమయపాలనలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామ పంచాయతీలలో ఉదయం ప్రజలకు అందుబాటులో ఉండవలసిన అధికారులు కూడా సమయానికి ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంతో ప్రజలు నానా తిప్పలు పడుతున్నారు.మండల కార్యాలయంలో ప్రజలు ఏదైనా అవసరం ఉండి అధికారుల దగ్గరికి వెళ్తే వారు ప్రత్యేక అధికారుల బాధ్యతపరంగా వేరే వేరే గ్రామాలకు వెళ్తున్నారు.దీనివలన ప్రజలకు వారి పనులు కాకపోవడం వలన రోజులకొద్దీ మండలం చుట్టూ తిరుగుతూ ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ ప్రభుత్వం అయినా మండలానికి ఇన్‌చార్జి అధికారులను మార్చి వారిప్లేస్‌లో పర్మినెంట్ అధికారులను నియమిస్తుందో లేదో వేచి చూడాల్సిందేనని ప్రజల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది.

పంచాయతీల్లో పడకేసిన పారిశుధ్యం

- కార్యాలయాలకు రాని ప్రత్యేక అధికారులు
- కొరవడిన జవాబుదారీతనం
- పారిశుధ్యం,తాగునీటి సమస్యలకు కలగని మోక్షం
- ఇబ్బంది పడుతున్న జనం

నవతెలంగాణ-తుంగతుర్తి

సర్పంచుల పదవీకాలం ముగిసిన నాటి నుండి నేటి వరకు ఏ గ్రామంలో చూసినా సమస్యలు కోకొల్లలుగా దర్శనమిస్తున్నాయి. పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడంతో జవాబుదారీతనం



కొరవడుతోంది.మూడు నెలలుగా పంచాయితీల్లో ప్రత్యేక అధికారుల పాలన నడుస్తోంది.కానీ ప్రత్యేకాధికారులు గ్రామాలను సందర్శించిన దాఖలాలు లేవు.చాలా పంచాయతీల ప్రజలకు ప్రత్యేక అధికారి ఎవరో తెలియడం లేదు. ప్రభుత్వ వ్యవస్థ అందుబాటులోకి వచ్చిన సమస్యలకు మాత్రం మోక్షం కలగడం లేదు.2019 ఫిబ్రవరి 2న పంచాయతీలకు ఎన్నికలు జరిగి పాలకవర్గాలు కొలువుదీరాయి.2024 ఫిబ్రవరి2తో వాటి పదవీకాలం ముగిసింది.గ్రామాల అభివృద్ధి సాధిస్తే, రాష్ట్రం అభివృద్ధి సాధించినట్టేనని భావించిన ప్రభుత్వం, గ్రామపంచాయతీలలో గ్రామాల బాధ్యతలను పంచాయతీ కార్యదర్శులతో, ప్రత్యేక అధికారులను సమన్వయం చేస్తూ, అభివృద్ధి కుంటుపడకుండా చేయాలనే లక్ష్యం కలగానే మిగిలిందన్నారు. గ్రామాల అభివృద్ధి పనులను ప్రత్యేక అధికారులకు అప్పగించిన ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు వాపోతున్నారు.ప్రత్యేక అధికారులుగా నియమితులైన వారు విధిగా వారంలో కనీసం రెండుసార్లు గ్రామాలను సందర్శించాలి. సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి,కానీ ప్రత్యేక అధికారులు నెలకోసారి కూడా గ్రామాల ముఖం చూడడం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పంచాయతీ కార్యదర్శులు మాత్రం ఏదో నామమాత్రంగా పనులు వెళ్ళదీస్తున్నారు.

పారిశుధ్యం అస్తవ్యస్తం

గ్రామాల పర్యవేక్షణలో ప్రత్యేక అధికారుల బాధ్యతారాహిత్యం లోపించడంతో గ్రామాల్లో పారిశుధ్యం పనులు,విద్యుత్ దీపాలు ఇతరత్రా పనులు సరిగ్గా చేపట్టడం లేదని గ్రామస్తులు అంటున్నారు.నెలల తరబడి కాలువల్లో పూడికలు తీయకపోవడంతో చెత్తాచెదారం పేరుకుపోయి దోమలకు నివాసాలు అయ్యా యంటున్నారు.పారిశుధ్యపనుల్లో భాగంగా బ్లీచింగ్,శానిటేషన్ చేసిన దాఖలాలు లేవని ప్రజలు వాపోతున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లు,తాగునీరు సరఫరా చేసేందుకు,మొక్కల పెంపకం కోసం ట్యాంకర్లు గత ప్రభుత్వంలో కొనుగోలు చేసి ఉపయోగిస్తున్నారు. నాటినుండి గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత వెల్లివిరిసింది కానీ నేడు ట్రాక్టర్లు సరిగా వినియోగించకపోవడంతో గ్రామాలలో చెత్త ఎక్కువైందని మొక్కలు ఎండిపోతున్నాయని ప్రజలు వాపోతున్నారు.గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేకఅధికారులు చర్యలు చేపట్టాలని గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

ప్రత్యేక అధికారులు పంచాయతీలను సందర్శించాలి

ఎంపీఓ-భీమ్‌సింగ్‌నాయక్



ప్రత్యేక అధికారులు గ్రామాలను సందర్శించడం జరుగుతుంది.కొంతమంది ప్రత్యేక అధికారులకు లోక్‌సభ ఎన్నికల విధులు అప్పగించడం చేత వారు హాజరు కాలేకపోతున్నారని తెలిపారు. ప్రత్యేక అధికారులు పంచాయితీల్లో సమస్యలపై దృష్టి సారించాలి. వారంలో కనీసం రెండు సార్లు పంచాయతీలను సందర్శించాలని, పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకొని గ్రామ సమస్యలపై, ముఖ్యంగా త్రాగునీరు, పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

గ్రామాల్లో సర్పంచులు లేరు.... ప్రత్యేకాధికారులు రారు



గ్రామంలో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు పాలన అస్తవ్యస్తంగా ఉందని మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన మట్టపల్లి వెంకట్ అన్నారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.చెత్త ట్రాక్టర్ వారంలో ఒక్కసారి మాత్రమే వస్తుందని,గత నాలుగైదు నెలలుగా డ్రయినేజీవ్యవస్థను పట్టించుకున్ననాథుడే లేడన్నారు.బ్లీచింగ్ శానిటేషన్ పూర్తిగా మరిచారని తెలిపారు. గ్రామంలో దోమలు బెడద ఎక్కువైందన్నారు.ప్రత్యేక అధికారి జాడ లేదని,ఎన్నికల విధుల్లో ఉన్నట్లు చెబుతున్నాడన్నారు.వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి పారిశు ధ్యంపై దృష్టి సారించాలని కోరారు.

'మేడే వర్ధిల్లాలి... ప్రపంచ కార్మికులారా ఏకంకండి'

నవతెలంగాణ-తిరుమలగిరి

మేడే వర్ధిల్లాల్లి..ప్రపంచకార్మికులారా ఏకంకండని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో తోపుడుబండ్ల కార్మికుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే ఒకటో తారీకున జరిగే మేడేను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తోపుడుబండ్ల కార్మిక సంఘం అధ్యక్షుడు ప్రకాష్, దయామణి, సీఐటీయూ నాయకులు పానగంటి శ్రీను, గంట యాకోబు, హుస్సేన్, వీరమ్మ కవిత, మాణిక్యమ్మ, ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.



కురిసిన వర్షం,చల్లబడ్డ వాతావరణం

- ఈదురుగాలులకు నెలకొరిగిన చెట్లు

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో ఆదివారం సాయంత్రం అకాల వర్షం కురిసింది.దీంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది.కొన్ని రోజుల నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదుకావడంతో ఎండ తీవ్రత కు ప్రజలు అల్లాడిపోయారు.పెద్దలు,చిన్నారులు మండే ఎండలతో ఇబ్బందులు పడ్డారు. కాగా ఉరుములు, మెరుపులు ఈదురు గాలులతో ఒక అరగంట వర్షం కురవడంతో ప్రజలు కొంతమేర ఉపశమనం పొందారు.ఈ క్రమంలో పలు వార్డుల్లో ఈదురు గాలులకు భారీ వృక్షాలు నేలకొరిగాయి.పలు ప్రాంతాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. ప్రధానంగా 17వ వార్డు అంబేద్కర్‌నగర్‌లో అకాల వర్షానికి పెద్దపెద్ద చెట్లు విరిగి కరెంటు తీగల మీద పడడంతో విద్యుత్ స్తంభించింది.అంజనపురి నుండి జనగాంరోడ్డుకు వెళ్ళే దారిలో చెట్లు విరిగిరోడ్డుపై పడ్డాయి.వాహనదారులకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.వెంటనే మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. నెలకొరిగిన వృక్షాలను తొలగించి ట్రాఫిక్ సమస్యను క్లియర్ చేశారు.అదేవిధంగా నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను అధికారులు పునరుద్ధరించారు.వాతావరణం చల్లబడడంతో ప్రజలు కొంత సేదతీరారు.

'ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకుందాం'

నవతెలంగాణ-కోదాడరూరల్

కార్మికులందరం ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకుందామని సీఐటీయూ నడిగుడెం మండల ప్రధానకార్యదర్శి చిక్కుళ్ల ఉపేందర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో సీఐటీయూ నూతన గ్రామ కమిటీని ఎన్నుకుని మాట్లాడారు. అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు కలిసికట్టుగా ఉండి తమ హక్కులకై పోరాడినప్పుడే సమస్యలు పరిష్కారమవు తాయన్నారు.కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో సీఐటీయూ ముందుంటుందని తెలిపారు. అదేవిధంగా మేడేను కూడా విజయవంతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నూతన గ్రామ అధ్యక్షుడిగా రాయపూడి శ్రీను, కార్యదర్శిగా పొట్టి శ్రీను,గౌరవ సలహాదారునిగా బండారు శ్రీనివాసులను ఎన్నుకున్నారు.



మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి మృతి

- పలువురి పరామర్శ

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పన్నాల సంజీవరెడ్డి (60) అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున తన స్వగ్రామమైన మండలపరిధిలోని పాత సూర్యాపేట గ్రామంలో మృతి చెందారు. 40 ఏళ్లుగా గ్రామ మండల, జిల్లా స్థాయిలో పార్టీ పనులు చేపట్టి సేవలందించారు. సుమారు 15 ఏండ్లుగా కమ్యూనిస్టు పార్టీ లో పనిచేసిన సంజీవరెడ్డి టీడీపీలో మండల స్థాయి నేతగా పనిచేశారు. మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డికి సన్నిహితులు కావడంతో జగదీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.2013 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాతసూర్యాపేట సర్పంచ్‌గా టీడీపీ నుండి విజయం సాధించారు. అటు తర్వాత బీఆర్ఎస్ లో చేరి 2019 లో తమ సతీమణి పన్నాల అలివేలును సర్పంచ్‌గా గెలిపించుకున్నారు. ఆయన గత కొంతకాలంగా మధుమేహ వ్యాధితో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు.మృతునికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు.



పలువురి పరామర్శ

మాజీ సర్పంచ్ పన్నాల సంజీవరెడ్డి మృతదేహానికి మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి నివాళులర్పించారు.జెడ్పీ వైస్‌చైర్మెన్ వెంకట్‌నారాయణగౌడ్,నూతనకల్ జెడ్పీటీసీ కందాల దామోదం రెడ్డి,మర్ల చంద్రారెడ్డి, ముద్దం కృష్ణారెడ్డి పుట్ట కిషోర్, సంజీవరెడ్డి, బయ్య మల్లికార్జున్, సుందరయ్య, అహల్య, దామోదర్‌రెడ్డి, రామచంద్రయ్య లచ్చయ్య, తదితరులు సంజీవరెడ్డి మృతదేహానికి పూలమాలలేసి నివాళుల ర్పించారు.

విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మునగాల

మండలంలోని కలకోవ గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ సీతారామ చంద్రస్వామి హనుమాన్ జీవధ్వజ శిఖర గణపతి సుబ్రహ్మణ్యస్వామి ధ్వార పాలక విగ్రహ ప్రతిష్ఠాకార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే నల్లమాద ఉత్తమ్ పద్మావతి హాజరయ్యారు.ఆమె దేవాలయంలో నూతన విగ్రహాలను దర్శించుకొని పూజలు నిర్వహించారు.అనంతరం కలకోవ గ్రామంలో జరిగిన కారింగుల కనకయ్య కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇంకా బరాఖత్‌గూడెం వృద్ధాశ్రమంలో అనాథలకు భూసాని మల్లారెడ్డి అన్నదానం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్‌రెడ్డి, ఎంపీపీ ఎలకబిందు నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, మోతె మండల అధ్యక్షులు కిసారి సంతోష్, మండల అధికార ప్రతినిధి వ్నేటపల్లి వీరబాబు,మండల ప్రధాన కార్యదర్శి పనస విజయ్, గ్రామ దేవాలయ చైర్మెన్ జూకూరి అంజయ్య గ్రామమాజీ సర్పంచ్ కొంపెల్లి సుజాత వీరబాబు, ఎంపీటీసీ గన్నా భవాని నర్సింహారావు పాల్గొన్నారు.





100 వాహనాలతో భారీ ర్యాలీ

నవతెలంగాణ-తిరుమలగిరి

కాంగ్రెస్ భువనగిరి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి సుమారు 100 వాహనాలతో తిరుమలగిరి మండల కేంద్రం నుండి బయల్దేరింది.వాహనాల ర్యాలీని కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ఎలిసోజు నరేశ్ జెండా ఊపిర్యాలీని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్ వచ్చన్‌కుమార్,మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్, మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్, నాయకులు ఫత్తేపురం సుధాకర్, దిలీప్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అకాల వర్షంతో రైతుల ఇబ్బందులు



నవతెలంగాణ-మోటకొండూర్

మండలంలోని పలు చోట్ల వర్షం కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యపు రాశులు తడవడంతో స్థానిక రైతులు ఇబ్బందులు పడ్డారు. మూడు రోజుల వర్షసూచనతో ముందు జాగ్రత్తగా ధాన్యపు రాశుల మీద కప్పడానికి టార్పలిన్లు తగినన్ని సమకూర్చమని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మరో వైపు హమాలీల కొరతతో ధాన్యం సేకరించి వెళ్లినా లారీలు మిల్లుల వద్ద బారులు తీరాయి. దీంతో ధాన్యం కొనుగోలు కూడా ఆలస్యమవ్వడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

బీఆర్ఎస్‌కు చెందిన చిమిర్యాల సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి, నారాయణపురం పిఎసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, రాచకొండ సర్పంచ్ ఒగ్గు గణేష్ లతోపాటు కొంతమంది ఉప సర్పంచ్ లు,వార్డు మెంబర్లు ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. వీరిని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రభుత్వ యంత్రాంగం విద్యార్థి కుటుంబాన్ని ఆగం చేసింది

- చనిపోయిన విద్యార్థి కుటుంబానికి సీపీఐ(ఎం) అండగా ఉంటుంది
- ఘటనపై పెద్దఎత్తున పోరాటం చేస్తాం
- సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్



నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

యాదాద్రి భువనగిరి జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్‌తో చనిపోయిన విద్యార్థి ప్రశాంత్ మృతికి ప్రభుత్వ యంత్రాంగమే కారణమని, అధికారులు, పోలీసులు మానవ హక్కులను ఉల్లంఘించారని, విద్యార్థి మృతి హృదయాలను కలిచి వేసిందని సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి యండి జహంగీర్ ఆరోపించారు. ఆ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. ఆదివారం పోచంపల్లి మండలం పరిధిలోని జుబ్లక్‌పల్లి గ్రామంలో విద్యార్థి ప్రశాంత్ కుటుంబాన్ని ఓదార్చి మాట్లాడారు. నాలుగైదు రోజులుగా ప్రశాంత్‌కు హాస్టల్లో రక్తపు విరోచనాలు అయినప్పుడు ఎందుకు హాస్టల్ అధికారులు పట్టించుకోలేదని ప్రశ్నించారు. హాస్టల్ వార్డెన్ ప్రిన్సిపల్ ఎందుకు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా తీవ్ర నిర్లక్ష్యం చేశారని అన్నారు. కుటుంబ సభ్యులొకరు విషయం తెలుసుకొని బాబుని చూడడానికి వెళ్ళినప్పుడు నీళ్ల విరోచనాలతో తీవ్ర జ్వరంతో గజగజ వణుకుతున్న బాబును తానే స్వయంగా స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లాడని ఎందుకు హాస్టల్ సిబ్బంది తీసుకపోలేదని ప్రశ్నించారు. హైదరాబాదులో కూడా అనేక ఆసుపత్రులు తిరిగి బాబును కాపాడుకోవడానికి ఆ కుటుంబ సభ్యులు తీవ్ర కృషి చేసిన అధికారులు అప్పుడు కూడా ఎందుకు సహకరించలేదని అన్నారు. చనిపోయిన తర్వాత పోలీసుల తీరు కూడా చనిపోయిన బాబు తల్లిదండ్రులతో వివరించిన తీరు బాగాలేదని కుటుంబ సభ్యులను అంబులెన్స్ నుండి చనిపోయిన బాబును ఎక్కడ తీసుకుపోయినారో తెలియజేయకపోవడం అనేక అనుమానాలకు తావునిస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. బాబు చనిపోయినప్పుడు బాబు తల్లిదండ్రుల దగ్గర వైద్యం ఖర్చు నిమిత్తం రూ.76 వేలు ఉంటే వాటిని కూడా పోలీసుల దౌర్జన్యం వల్ల పోగొట్టుకున్నారని అన్నారు. మొత్తం ఈ ఘటన పైన సమగ్ర విచారణ జరపాలని దీనికి జిల్లా కలెక్టర్ పూర్తిగా బాధ్యత వహించాలని సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉన్న అధికారులందరినీ సస్పెండ్ చేయాలని, అబ్బాయి తల్లిదండ్రుల పై దురుసుగా ప్రవర్తించి నాన్న ఇబ్బందులు పెట్టిన పోలీసు ఎస్ఐ పై ఇతర అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాన్ని కొనసాగిస్తామని జహంగీర్ హెచ్చరించారు. వారి వెంట సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జగదీష్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు తదితరులు ఉన్నారు.



ప్రశ్నించే గొంతుకను పార్లమెంట్‌కు పంపించండి

నవతెలంగాణ-భువనగిరిటౌన్

చిన్నతనం నుండి ప్రజల సమస్యల పైన పోరాడుతూ ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్న సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. ఆదివారం భువనగిరి పట్టణ కేంద్రంలో టీచర్స్ కాలనీ, శ్రీగ్ద వెంచర్ ఎల్బీనగర్ ప్రాంతాల్లో సీపీఐ(ఎం) గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నతనం నుండి ప్రజా ఉద్యమాలు నిర్వహించిన వ్యక్తి జహంగీర్ అని వారన్నారు. జిల్లా సమస్యల పైన అలుపెరుగని పోరాటాలు చేశారని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను గుర్తించి ప్రజలు మార్పు కోరుకున్నారన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు సరిగా అమలు చేయడం లేదని, అదేవిధంగా బీజేపీ 10 సంవత్సరాల నుండి పేద ప్రజలపై నిత్యవసర ధరల భారాల మోపుతూ దేవుడి పేరుతో ప్రజలు మోసం చేస్తూ ఓట్లను రాబట్టడం కోసం ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. ప్రజలంతా ప్రశ్నించే గొంతుకైనా సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించి పార్లమెంటుకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, కోమట్టి చంద్రారెడ్డి, కాసు మాధవి, బందేల ఎల్లయ్య, చింతల శివ దండు గిరి, శేఖర్ కోటగిరి వీరబ్రహ్మం పాల్గొన్నారు.

జహంగీర్ గెలుపు.. అభివృద్ధికి మలుపు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట



భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు రామన్నపేట అభివృద్ధికి మలుపని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి అన్నారు. రామన్నపేట కేంద్రంలోని స్థానిక రైల్వే స్టేషన్ కాలనీలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించి, ఓటర్లను సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత నియోజకవర్గ కేంద్రమైన రామన్నపేటను పునర్నిర్మించుకుని దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కారం చేసుకోవాలంటే జహంగీర్‌ను గెలిపించాలన్నారు. గత ముప్పై సంవత్సరాలుగా ఎలాంటి అవినీతి మచ్చ లేకుండా ప్రజల కోసం పోరాడుతున్నారాన్నారు. పిలాయిపల్లి, దర్మారెడ్డిపల్లి కాల్వల సాధన కోసం రైతులను కూడగట్టి అనేక ఉద్యమాలు నిర్మించామన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో వ్యాపారస్తులు, అవినీతిపరులను ఓడించి సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు వనం ఉపేందర్, బోయిని ఆనంద్, మామిడి వెంకట్ రెడ్డి, బల్గూరి అంజయ్య, కందుల హనుమంతు, కల్లూరి నగేష్, గొరిగె సోములు, బావండ్లపల్లి బాలరాజు, తరిగొప్పుల వెంకట్ రెడ్డి, పండుగ రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

సెలక్షన్ కమిటీ జిల్లా చైర్మెన్‌గా షానూర్

నవతెలంగాణ-మోటకొండూర్



బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ జాతీయ కార్యాలయంలో శనివారం జరిగిన రాష్ట్ర సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా అవార్డు సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా విద్యావేత్త ప్రముఖ జర్నలిస్టు మహమ్మద్ షానూర్‌కి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ వారు మాట్లాడుతూ దేశంలో బహుజన సాహిత్య అకాడమీ దేశంలో గుర్తింపు పొందిన సంస్థ అని, 8దేశాల్లో మరియు 28 రాష్ట్రాల్లో, ఈ బహుజన సాహిత్య అకాడమీ పని చేస్తుందని, ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీలు ఉన్న కవులు, కళాకారులు విద్యావేత్తలు సామాజిక కార్యకర్తలు, ఉన్న ప్రతిభను, సేవా కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ఈ సంస్థ ద్వారా అవార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ఈవీఎంల 2వ ర్యాండమైజేషన్ పూర్తి

- కలెక్టరు హనుమంతు కే జెండగే

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని భువనగిరి, ఆలేరు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన ఈవీఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత్ కే.జెండగే తెలిపారు. ఆదివారం కలెక్టరేటు కార్యాలయంలోని ఈవిఎం యంత్రాల గోదాములో ఈవిఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ కార్యక్రమం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. భువనగిరి అసెంబ్లీ సెగ్మెంటుకు 25 శాతం అదనంగా కలిపి 321 బ్యాలెట్ యూనిట్లు, 321 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంగా కలిపి 359 వివిప్యాట్‌లు కేటాయించారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆరోరా ఇంజనీరింగ్ కాలేజీలో ఈవిఎం యంత్రాలను భద్రపరస్తామన్నారు. ఆలేరు అసెంబ్లీ సెగ్మెంటుకు సంబంధించి 25 శాతం అదనంగా కలిపి 386 బ్యాలెట్ యూనిట్లు, 386 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంగా కలిపి 432 వివిప్యాట్‌లు కేటాయించడం జరిగింది. ఆలేరులోని ఇండోర్ స్టేడియంలో భద్రపరుస్తామన్నరు. రెండవ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు, ఆలేరు సహాయ రిటర్నింగ్ అధికారి కె.గంగాధర్, భువగిరి డివిజనల్ అధికారి, భువనగిరి సహాయ రిటర్నింగ్ అధికారి అమరేందర్, బిఎస్పి పార్టీ నుండి బట్టు రామచంద్రయ్య, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి సోమ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, తహశీలుదార్లు దేశ్యా, శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ తహశీలుదారు సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



మండల పరిధిలోని ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఊదరి సంజీవ అనారోగ్యంతో అకాల మరణం చెందగా.. ఆదివారం మృతుని కుటుంబ సభ్యులకు గ్రామ ప్రజలందరూ వారికి తోచిన విధంగా ఆర్థిక సాయం చేశారు. గ్రామ ప్రజలు చేసిన ఆర్థిక సాయం మొత్తం రూ.56 వేలు మృతుని కుటుంబానికి నాయకులు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బత్తుల శ్రీహరి గ్రామ పెద్దలు వల్లబోతు నారాయణ, ఐతరాజు శ్రీనివాస్, ఐతరాజు లింగ స్వామి,దాసరి లింగయ్య యువకులు ఊదరి శ్రీనివాస్, రాచకొండ భార్గవ్, వల్లబోతు నరేష్, డాకోజి సతీష్, దాసరి గణేష్, వల్లబోతు సురేష్, జంగం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో పాడిగేదె మృతి

నవతెలంగాణ-రాజాపేట



మండల పరిధిలోని నరసాపురం గ్రామానికి చెందిన రైతు ఎల్మ రామచంద్రంకు చెందిన పాడి గేదే విద్యుదాఘాతానికి గురై ఆదివారం మృతి చెందింది. వ్యవసాయ భాయి వద్ద ట్రాన్స్ఫార్మర్ సమీపంలో మేత మేస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. పాడి గేద మృతితో రైతు కుటుంబం వీధిన పడినట్లు అయింది. పాడి గేదే పాలతో కుటుంబ పోషణ జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. బాధిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. సుమారు 40 వేల రూపాయల విలువైన గేదె మృతి చెందినట్లు వారు చెప్పారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-రాజాపేట



మండల కేంద్రంలోని బంటు గూడెం నివాసి అయిన మృతుడు కర్రే సత్యనారాయణ కుమార్తె వివాహానికి 1996 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులందరు కలిసి ఆదివారం రూ.15,416 ఆర్థిక సహాయం చేసారు. పెళ్లికూతురుకు గత మూడు సంవత్సరాల క్రితం కూడా రూ.20వేలు పోస్ట్ ఆఫీస్‌లో సత్యనారాయణతోటి స్నేహితులు ఫిక్స్డ్ డిపాజిట్ కూడా చేశారు. బ్యాచ్ మిత్రులందరు కలిసి ఆర్థిక సహాయం చేయడం జరిగిందని వారు చెప్పారు. అనంతరం నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సంగేమ్ మధుసూదన్, నర్సింగరావు, సిద్ధులు, భాగ్యలక్ష్మి, భారతి, శైలజ పాల్గొన్నారు.

అనారోగ్యంతో జూనియర్ అసిస్టెంట్ మృతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ఎక్సైజ్ స్టేషన్లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మెరుగు అంజయ్య బ్రెయిన్ డెడ్, అనారోగ్యం కారణంగా ఆదివారం మృతి చెందారు. మృతుని స్వస్థలం వలిగొండ మండలం కంచనపల్లి గ్రామం కాగా, జీవనధాన్ క్రింద అంజయ్య అవయవములు దానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. అంజయ్య మృతిపట్ల ఆలేరు ఎక్సైజ్ సీఐ టీ దీపిక, ఎస్ఐలు నందిని, మల్లేశం, పరుష బాలు, ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది పలువురు శ్రద్ధాంజలి ఘటించి నివాళు లర్పించారు. అంజయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు.

ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా ఎల్లేశ్

నవతెలంగాణ-మోటకొండూర్

మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా జోరుక ఎల్లేష్ ముదిరాజ్‌ని నియామకమయ్యారు. సంఘం గౌరవ అధ్యక్షులు గుర్రాల కిష్టయ్య మరియు గుర్రాల రవి ఆధ్వర్యంలో అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గుర్రాల పాండు, ప్రధాన కార్యదర్శి గంగరబోయిన రమేష్ పలువురు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డివి నిరాధార ఆరోపణలు

- అవాక్కులు, చవాక్కులు పేలిన కేసీఆర్ ఏమైందు ?
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఇటీవల కేరళ ఎన్నికల ప్రచారానికి పోయిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అక్కడి కమ్యూనిస్టు ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై నిరాధారమైన ఆరోపణ చేయడం విడ్డూరంగా ఉందని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి ఎద్దేవా చేశారు. అదివారం ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో అనేక పార్టీలు చట్టాపట్టాలేసుకొని తిరిగిన చరిత్ర ఉందన్నారు. కమ్యూనిస్టులు బీజేపీ ఏనాడు కలిసిన చరిత్ర లేదన్నారు. రేవంత్ రెడ్డి కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, ప్రధానమంత్రి మోడీతో రహస్య సమావేశం జరిపారంటూ మాట్లాడడం సరి కాదన్నారు. మన రాష్ట్రంలో బీఆర్ఎస్, ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, వైఎస్ఆర్సిపి, జనసేన మోడీ కలయిక కోసం ప్రదక్షిణలు చేస్తున్న తీరు చూస్తూనే ఉన్నామన్నారు. అదేవిధంగా తృణమూల్ కాంగ్రెస్, జెడియు, బీఎస్పీ, ఏఐ డీఎంకే, నేషనల్ కాన్ఫరెన్స్, నేషనల్ కాంగ్రెస్ బిజెపితో కలిసి సహవాసం చేశాయన్నారు. సిద్ధాంత ప్రాతిపదికన పని చేయుచున్న కమ్యూనిస్టులు దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న మతతత్వ బిజెపితో కలిసినా సందర్భాలు ఎప్పుడు లేవన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ నాయకులుగా ఉన్న చరిత్ర అందరికీ తెలిసిందేనన్నారు. కేరళలో సిపిఎం ప్రభుత్వం ఉన్నప్పటికీ వందమందికి పైగా పార్టీ కార్యకర్తలను ఆర్ఎస్ఎస్ ఏబీవీపీ గుండాలు హత్యలు చేశారన్నారు. పినరయ్ విజయన్ అవినీతిపరుడైనందున్నే గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రశేఖర రావును కలిశాడని ఆరోపించడం అర్థం లేని ఆరోపణ అన్నారు. ఈడిని బిజెపి చేతిలో ఓ పనిముట్టుగా వాడుకుంటుందన్నారు.నచ్చని వారిపై దాడి చేయిస్తూ బెదిరింపులకు కురిచేస్తుందన్నారు.బిజెపిలో చేరితే పునీతులు అయిపోతున్న పరిస్థితి చూస్తూనే ఉన్నామన్నారు.ఇలాంటి స్థితిలో పినరయ్ విజయన్ అవినీతిపరుడని ఈడి తేల్చలేకపోయిందా? ఇదంతా తెలవకుండానే రేవంత్ రెడ్డి మాట్లాడడం సరైనది కాదన్నారు. కమ్యూనిస్టుల మీద అవాకులు చవాకులు పేలిన చంద్రశేఖర రావు ఎలాంటి స్థితిలో ఉన్నారో చూస్తూనే ఉన్నాం అందుకనే కమ్యూనిస్టుల మీద నీలాప నిందలు వేయటం సరైనది కాదని తెలియజేస్తున్నాం చరిత్రను తెలుసుకుని మాట్లాడాలని కోరారు.

35 ఏండ్లుగా ప్రజా సమస్యలపై పోరాటం

- ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎండి అబ్బాస్

నవతెలంగాణ-భువనగిరిటౌన్



35 ఏండ్లుగా ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్న సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎండి అబ్బాస్ అన్నారు. భువనగిరి పట్టణ కేంద్రంలో ఆదివారం ఆవాజ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరైన మాట్లాడారు. ఈ ప్రాంతంలో ఉన్న రైతులు కార్మికులు పేదల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని అన్నారు. జిల్లాలోని మైనార్టీల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటు పడుతూ మైనార్టీలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహిస్తూ ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎంతో కృషి చేశారని ఆయన తెలిపారు. భువనగిరి ప్రాంతంలో ఉన్న సాగునీటి సమస్య తాగునీటి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేశారని అన్నారు. ఈ ప్రాంతంలో మూసి కాలుష్యం వల్ల అల్లాడిపోతున్న పేదల మూసి కాలుష్య సమస్యను పరిష్కరించాలని ఈ ప్రాంతానికి గోదావరి జలాలు అందించాలని జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై అనేకమార్లు ఒత్తిడి తెచ్చారని ఆయన అన్నారు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఈ ప్రాంతం పట్ల అవగాహన లేని వాళ్ళు ప్రజలతో ఎలాంటి సంబంధాలు లేని వాళ్ళు అసలు రాజకీయాలకే సంబంధం లేని వాళ్ళు కూడా డబ్బు బలంతో ఎన్నికల్లో తలపడుతున్నారని అన్నారు. ప్రాంత ప్రజల సమస్యలపై అవగాహన ఉన్నవాడ అని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో జహంగీర్ ను ఢిల్లీ పార్లమెంటుకు పంపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ ఆవాజ్ జిల్లా కార్యదర్శి మీర్ ఖాజా అలీ ఎస్కే లతీఫ్ గౌరవ సలహాదారు ఎస్ కే హమీద్ పాషా ఎండి ముక్తార్ హుస్సేన్ యూసుఫ్ అలీ ఎస్ డి ఉమర్ షేక్ ఎండి ఖయ్యూం ఎండి ఇబ్రహీం ఎండి మజార్ ఎండి షాబుద్దీన్ పాల్గొన్నారు.

ప్రజా పోరాటాల ద్వారా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా

- సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ప్రజా పోరాటాల ద్వారా నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషిచేస్తానని సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్ అన్నారు. ఆదివారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని కోరుతూ పిల్లాయిపల్లి కాల్వ సాధన కోసం అనేక సమరశీల ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి కాల్వను సాధించిన సీపీఐ(ఎం)కు ఓటు వేస్తే ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందు పీఠాన ఉంచడానికి కృషి చేస్తానన్నారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో మాట్లాడారు. రైతాంగానికి గిట్టుబాటు ధర కావాలని కాలువలు పూర్తి కావాలని మద్దతు ఇవ్వాలని పండించిన ధాన్యాన్ని ఏ గ్రేడ్ కింద కొనుగోలు చేయాలని అనేక ఉద్యమాలు నిరంతరం నిర్వహిస్తున్న పరిస్థితి ఉన్నదని తెలియజేశారు. సీపీఐ(ఎం) అభ్యర్థిగా తనని గెలిపిస్తే ఈ ప్రాంత సమస్యలపై పూర్తి అవగాహనతో పొల్యూషన్, కాలుష్యం నివారించడానికి, రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవడానికి, చేనేత కార్మికులకు రక్షణ, ఉపాధి కల్పించడానికి ప్రత్యేకంగా కృషి చేస్తానన్నారు. అనంతరం జూలూరు, పెద్దగూడెం గ్రామాలలో సాయంత్రం ప్రచారం నిర్వహించి రాత్రి పిలాయిపల్లి గ్రామంలో సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జగదీష్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ , ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పగిళ్ళ లింగారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, శాఖ కార్యదర్శి నెలకండి జంగయ్య, మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, నాయకులు బూరుగు బిక్షపతి, వాకిటి పద్మారెడ్డి, పురుషోత్తంరెడ్డి, జనార్ధన్ రెడ్డి, పాండురంగా రెడ్డి, నెలకంటి నిర్మల, సుగుణమ్మ, జంగారెడ్డి, జనార్ధన్, సామల నర్సిరెడ్డి, ఆయిల్ రెడ్డి, కోట భూపాల్ రెడ్డి, పాపిరెడ్డి పోశయ్య, నరసింహ, సుజాత, ప్రకాష్ రెడ్డి ,అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



'వివేకానంద' విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రాథమిక గురుకుల పాఠశాలల ప్రవేశానికి వివేకానంద కోచింగ్ సెంటర్ ద్వారా శిక్షణ పొంది ఉత్తమ ఫలితాలు సాధించారని వివేకానంద కోచింగ్ సెంటర్ విజన్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు కమలాకర్ ఆదివారం తెలిపారు. 2023-24 సంవత్సరానికి గాను, 20 మంది విద్యార్థులు కోచింగ్ తీసుకోగా 13 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షలు అర్హత సాధించారని పేర్కొన్నారు. కోచింగ్ సెంటర్ నిర్వహణకు సహకరించిన విఆర్ కళాశాల ప్రిన్సిపల్ నాళం అయ్యప్ప, అధ్యాపకులు మధుసూదన్‌లకి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులను మరింత తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని చెప్పారు.

మోత్కుపల్లికి జూకంటి పరామర్శ

నవతెలంగాణ-రాజాపేట



పార్లమెంటు ఎన్నికల్లో మాదిగలకు రెండు టికెట్లు కేటాయించి సామాజిక న్యాయం పాటించాలని నిరసన దీక్ష చేపట్టి అస్వస్థతకు గురై హైదరాబాదులోని అమీర్‌పేట్‌లోని వెల్నెస్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. ఆదివారం దవాఖానలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులును బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అడుగు బలహీన వర్గాల పక్షాన ప్రశ్నించే గొంతుక మోత్కుపల్లి త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు కాలే మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు మోత్కుపల్లి కళ్యాణ్, కడారు విజయ్ కుమార్, జై భీమ్ యూత్ నాయకులు మోత్కుపల్లి నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



చామల నామినేషన్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదివారం నామినేషన్ వేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని, ఆలేరు మండలం మరియు పట్టణం నుండి మండల, పట్టణ కమిటీ సభ్యులు, అభిమానులు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో వాహనాలలో భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. నామినేషన్, కార్యక్రమానికి తరలి వెళ్ళిన వారిలో ఎంపీపీ గంధ మల్ల అశోక్, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కే వెంకటేశ్వరరాజు, ఎంఏ ఎజాజు, కలకుంట్ల లోకేష్, జూకంటి సంపత్, పరశురాం భీమ గాని ప్రభు , కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
సోమవారం | ఏప్రిల్ 22,2024 | www.navatelangana.com

హనుమాన్ జయంతి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఈ నెల 23న హనుమాన్ జయంతి సందర్భంగా శోభయాత్రలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ చందనా దీప్తి ఆదివారం తెలిపారు. హనుమాన్ శోభాయాత్రలో ప్రజలకు ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా నిర్దేశించిన మార్గం ద్వారా,సమయపాలన పాటిస్తూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహించు కోవాలన్నారు.శోభాయాత్ర నిర్వహించే సమయంలో ఇతర మతాల వారి మనోభావాలను కించపరిచే విధంగా నినాదాలు చేయరాదని, మత సామరస్యంతో సోదరభావంతో ర్యాలీ నిర్వహించుకోవాలన్నారు.సామాజిక మాధ్యమాలలో అభ్యంతరకరమైన పోస్టులు,తప్పుడు ప్రచారాలను పోస్టు చేస్తూ వివాదాలకు దారి తీసే విధంగా పోస్టు చేస్తే కఠిన చర్యలు తప్పవని, జిల్లా పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ ద్వారా 24/7 పర్యవేక్షిస్తూ నిరంతరం నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.తప్పుడు ప్రచారాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసే వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు.

చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించండి

నవతెలంగాణ-నకిరేకల్



కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు.శనివారం రాత్రి నకిరేకల్ పట్టణంలో వివిధ వ్యాపారస్తులను, దుకాణదారులను కలిసి ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజాసంక్షేమం కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు.దేశంలో మరోసారి మోడీ ప్రభుత్వం వస్తే దేశం అధోగతి పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ద్వైద రవీందర్, టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామలశ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కంచుకోట భువనగిరి

- ఏపూరి సోమన్న పాటలకు స్పందించని కాంగ్రెస్ కార్యకర్తలు
- నల్గొండ గద్దర్ వెంకన్న పాటకు ఉర్రూతలూగిన ప్రజలు

నవతెలంగాణ-భువనగిరి



కాంగ్రెస్‌కు భువనగిరి కంచుకోట అని ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక హైదరాబాద్ చౌరస్తా నుండి వినాయక చౌరస్తా వద్దకు రోడ్ షో నిర్వహించి అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో కార్నర్ సభ నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే సామెల్ వీరేశములు భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు ప్రజలకు అభివాదం చేస్తూ నమస్కారాలు తెలిపారు. గెలుపు మెజార్టీ కోసం తీవ్రమైన కృషి చేయాలని ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నియోజకవర్గంలో ఏ పార్టీతో పోటీ లేదన్నారు. కాంగ్రెస్ గెలుపు ఆపేతరం ఎవరికి లేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డికి కుడిపక్క కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎడమ పక్క రాజగోపాల్ రెడ్డి ఉన్నారని భువనగిరి పార్లమెంట్లో ఇతర పార్టీలకు డిపాజిట్లు దక్కవన్నారు. తెలంగాణ ప్రజలకు అక్షింతలు తప్ప మోడీ ఏమీ ఇవ్వలేదని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బీఆర్ఎస్ బిజెపి పొత్తులు పెట్టుకొని మీదికి నాటకాలు ఆడుతున్నాయి అన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు మద్దతిస్తున్నట్లు సిపిఐ నాయకుడు పల్ల వెంకటరెడ్డి తెలిపారు. ఎన్నికలలో సీపీఐ(ఎం)కు మద్దతు ఇవ్వడం లేదని సిపిఐ వాళ్ళు కాంగ్రెస్ ప్రచారంలో ముందు ఉంటారని తెలిపారు. ప్రజల్లో మతతత్వము కులతత్వం ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొట్టి అబ్బుమ్మ గడుపుకునే బిజెపి అబద్ధపు సోషల్ మీడియాను తిప్పి కొట్టి నిజాలను ప్రజలకు తెలియజేయాలని కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో పదేళ్ల పాలల్లో కేసీఆర్ కుటుంబం అవినీతి చేసిందని దీంతో కొడుకు, కోడలు, అల్లుడు చెల్లాచెదురైపోయారని ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత తమ తీసుకుంటామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ అన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మునుగోడు ఎంపీపీ

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక క్యాంప్ కార్యాలయంలో తమ అనుచర వర్గంతో కాంగ్రెస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి పార్టీ కడువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేండ్లుగా కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండి అధికారంలో అనుభవించారే తప్ప ప్రజా సమస్యలను పరిష్కరించిందేమీ లేదన్నారు. పేదల రాజ్యం రావాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని ప్రజలంతా కాంగ్రెస్‌లో చేరేందుకు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని తెలిపారు. ఎంపీపీతో పాటు కాంగ్రెస్‌లో చేరిన వారిలో పాల్వాయి జూనియర్ గోవర్ధన్‌రెడ్డి, పందుల యాదయ్య, కొమ్ము కృష్ణయ్య , మండల కేంద్రంలోని వివిధ వార్డులకు చెందిన వందమంది నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్‌నేత,డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి,కాంగ్రెస్ జిల్లా నాయకులు వేంరెడ్డి జితేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచులు జాల వెంకన్నయాదవ్, తాటికొండ సైదులు, జక్కల శ్రీనుయాదవ్, సీనియర్ నాయకులు బుల్లవెంకన్న, మాజీ ఉపసర్పంచ్ పందుల పవిత్ర శీను పాల్గొన్నారు.



మోడీ పదేండ్ల పాలనలో దేశం పతనం

- నేడు మునుగోడు నియోజకవర్గంలో జహంగీర్ పర్యటనను జయప్రదం చేయండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చండూరు





ప్రజలకు నష్టం చేస్తున్న నరేంద్రమోడీ పదేండ్ల పాలనలో దేశం పూర్తిగా పతనమైందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి విమర్శించారు.ఆదివారం గట్టుప్పల్ మండల కేంద్రంలో ఆపార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చేందుకు బూర్జువా పార్టీలు ప్రజలకు డబ్బు, మద్యంతో ప్రలోభ పెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, ప్రజల్ని మోసం చేస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పి ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుగా ప్రజా సమస్యలపై పోరాడే ఎర్రజెండా పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు.సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్‌అభ్యర్థి జహంగీర్ నామినేషన్ ర్యాలీతోనే సీపీఐ(ఎం) అభ్యర్థి గెలుపు ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు.పేద ప్రజలపక్షాన నిలబడి పోరాడే ఎర్రజెండా చరిత్రను పునరావృతం చేయడానికి కార్మికులు, కర్షకులు నడుం బిగించి భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఎర్రజెండాకు పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా కార్యకర్తలు గ్రామ గ్రామాన ఎర్రజెండా చేసిన పోరాటాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. తెలంగాణ రైతంగ సాహిత పోరాటంలో కమ్యూనిస్టులు వీరవచిత పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు. భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిగిన రైతాంగ సాయుధ పోరాటంలో ఎంతోమంది కమ్యూనిస్టులు ప్రాణాలర్పించారని తెలిపారు.గత పార్లమెంట్ ఎన్నికల్లో నవభారత నిర్మాత జవహర్‌లాల్‌నెహ్రూ కంటే కంటే అత్యధిక ఓట్లు సాధించి , గెలిచిన వ్యక్తి రావి నారాయణరెడ్డి అని అన్నారు.అలాంటి ఘనమైన చరిత్ర కలిగిన ఈ ప్రాంతంలో కమ్యూనిస్టుల పాత్ర ఏందో ప్రజలందరికీ తెలుసన్నారు. నిత్యం ప్రజా సమస్యల కోసం పోరాడే పార్టీ ఒక ఎర్రజెండా మాత్రమేనన్నారు.నేడు మునుగోడు నియోజకవర్గంలోని మునుగోడు, బోడంగిపర్తి, తస్కానిగూడెం, చండూరు, అంగడిపేట, బంగారిగడ్డ, ధోనిపాముల, నెర్మట, కొండాపురం, తెరటుపల్లి, గట్టుప్పల, వెల్మకన్నె, కొంపెల్లి, కల్వకుంట్ల గ్రామాలలో పర్యటించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం,కర్నాటి సుధాకర్,ఖమ్మం రాములు, కక్కునూరి నగేష్, ఎండి రబ్బాని, లక్ష్మయ్యనర్సింహ, రాములు, కర్నాటి వెంకటేశం కైలాసం, యాదయ్య, ఖమ్మం యాదయ్య, నల్లవెల్లి భిక్షం, మొద్దుగాలయ్య, దుబ్బాక రాములు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి

- ఒకే జాతి, ఒకే జెండా ఉండాలన్నదే బీజేపీ లక్ష్యం
- ప్రచారరథాన్ని జెండాఊపి ప్రారంభించిన బండ

నవతెలంగాణ-మునుగోడు

మతోన్మాద రాజకీయాలను పెంచి పోషిస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు.ఆదివారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయం వద్ద ప్రచారరథాన్ని ప్రారంభించి మాట్లాడారు.కేంద్రంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు చేసే ప్రయత్నాలను కార్మికులు, కర్షకులు ఒక్కటై బీజేపీకి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.బీజేపీ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అధికారంలోకొస్తే హక్కుల సాధన కోసం కొట్లాడి సాధించుకున్న హక్కులను కాలరాసేందుకు కుట్ర పన్నుతున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో తరిమి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.బీజేపీకి దేశంలో ఒకే జెండా, ఒకే మతం ఉండాలనే దురుద్దేశంతో ఉన్నాదని పేర్కొన్నారు. భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం జరిగిన రైతాంగ సాయుధ పోరాటంలో ఎంతోమంది కమ్యూనిస్టులు ప్రాణాలను అర్పించారన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో నవభారత నిర్మాత జవహర్లాల్ నెహ్రూ కంటే అత్యధిక ఓట్లు సాధించి, గెలిచిన వ్యక్తి రావి నారాయణరెడ్డి అన్నారు.అలాంటి ఘనమైన చరిత్ర కలిగిన ఈ ప్రాంతంలో కమ్యూనిస్టుల పాత్ర ఏందో ప్రజలందరికీ తెలుసన్నారు.నిత్యం ప్రజా సమస్యల కోసం పోరాడే పార్టీ ఒక ఎర్రజెండా మాత్రమేన్నారు. నేడు మునుగోడు నియోజకవర్గంలోని మునుగోడు, బోడంగిపర్తి, తస్కానిగూడెం, చండూరు, అంగడిపేట, బంగారిగడ్డ, దోనిపాముల, నెర్మట, కొండాపురం, తెరటుపల్లి, గట్టుప్పల, వెల్మకన్నె, కొంపెల్లి, కల్వకుంట్ల గ్రామాలలో పర్యటించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మిర్యాల భరత్, మండల కమిటీ సభ్యులు యసరాణి శ్రీను, వేముల లింగస్వామి, యాట యాదయ్య, సాగర్ల మల్లేష్, వంటెపాకఅయోధ్య, యాటరాజు పాల్గొన్నారు.



'మేడేను జయప్రదం చేయండి'

నవతెలంగాణ-తిరుమలగిరి

మే ఒకటో తేదీన జరిగే మేడే కార్యక్రమాలను జయప్రదం చేయాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలో మున్సిపల్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తూ కార్మిక,రైతు వ్యతిరేకచట్టాలను తీసుకొచ్చి ప్రజలను మోసం చేస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వానికి రానున్న కాలంలో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. అదేవిధంగా మున్సిపల్,గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని కోరారు. కనీస వేతనం అమలు చేయాలని,కార్మికులందరికీ ఇండ్లు,ఇంటి స్థలాలు,ఇళ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలతో పాటు ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమపథకాలు కార్మికులకు వర్తించే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు నిర్మల ఎల్లమ్మ, ఫతేపురం సుగుణ, రేణుక, పద్మ, కొమ్ము సోమయ్య ప్రసాద్,అంజయ్య యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమానికి నిరంతర పోరాటం

నవతెలంగాణ-చౌటుప్పల్



ఉద్యమాలే ఊపిరిగా పేద ప్రజల సంక్షేమమే తన ధ్యేయంగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం చేస్తున్న భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎమ్.డి.జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు గంగదేవి సైదులు, ఎమ్.డి.పాషా కోరారు. ఆదివారం చౌటుప్పల్‌లో జహంగీర్ గెలుపు కోసం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదలు, కార్మికులు, కర్షకులు, పీడిత ప్రజల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర కలిగిన వ్యక్తి జహంగీర్ అన్నారు. పాలకుల అవినీతిని ప్రశ్నించే ధైర్యం కమ్యూనిస్టు అభ్యర్థులకు తప్ప ఏ ఇతర రాజకీయపార్టీలకు లేదన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కావాలంటే పోరాటాల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. పదేళ్ల బీజేపీ పాలనలో ఒక్క హామీ అమలుచేయలేదన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల దాసు, భావండ్లపల్లి స్వామి, బొమ్మకంటి కృష్ణ, గంజి రామచంద్రం, నందిపాటి మనోహర్, కొమ్ము శ్రీనివాస్, కేవీ.రెడ్డి, నాగేశ్వర్‌రావు, తిరుపతిరావు, రాధాకృష్ణ, బంధం శ్రీను, నాగసులోచన, అమరావతి, సుమతి, రేష్మ, సత్తయ్య పాల్గొన్నారు.

భువనగిరి కార్నర్ మీటింగ్ విజయవంతం: ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆలేరుటౌన్



భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ ఆదివారం నిర్వహించిన భువనగిరి కార్నర్ మీటింగ్ విజయవంతమైందని, రాష్ట్ర ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున భువనగిరి కార్నర్ మీటింగ్ కు కార్యకర్తలు తరలివచ్చారన్నారు. భువనగిరి పట్టణంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ ర్యాలీ కార్నర్ మీటింగ్ కు ఆలేరు నియోజకవర్గం నుండి సుమారు 20వేల మంది తో ర్యాలీగా వెళ్ళామన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ ర్యాలీ కార్నర్ మీటింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి ,మునుగోడు ఎమ్మెల్యే,భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి రాజగోపాల్‌రెడ్డి పెద్దఎత్తున మద్దతు తెలిపామన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై చిల్లర మాటలు మానుకోవాలి

- కూలిన డ్యామ్‌లు కట్టేవారూ నీతులు మాట్లాడడం విడ్డూరం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై బిఆర్ఎస్, బిజెపి పార్టీలు చిల్లర మాటలు మానుకోవాలని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ నల్గొండ పార్లమెంట్ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తూ అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగిస్తున్నామన్నారు. క్రికెట్ జట్టు లాగా 11 మంది మంత్రులు పాలనపై దృష్టి పెట్టి ముందుకు వెళుతుంటే జీర్ణించుకోలేని బిజెపి,బీఆర్ఎస్ నాయకులు కొత్త డ్రామాలకు తెర లేపారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన హయాంలో లక్ష కోట్లు ఖర్చుపెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపడితే వెంటనే కూలిపోయిందని విమర్శించారు. ఎన్నో ఏండ్ల కింద కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణం చేపట్టిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు నేటికీ పటిష్టంగా ఉండి సాగునీరందిస్తుంటే సదరు ప్రాజెక్టు నిర్మాణంపై విమర్శలు మాట్లాడేందుకు సిగ్గుండాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. నల్గొండ పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ,బీఆర్ఎస్‌లకు డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయమని తెలిపారు.ఈ సమావేశంలో కోదాడ, మిర్యాలగూడ ఎమ్మెల్యేలు పద్మావతిరెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి, వేనేపల్లి చందర్‌రావు,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, నల్లగొండ, సూర్యాపేట డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్, చెవిటి వెంకన్నయాదవ్, అల్లం ప్రభాకర్‌రెడ్డి, ఈడుపుగంటి సుబ్బారావు, పాండురంగారావు పాల్గొన్నారు.



24న రఘువీర్ రెడ్డి నామినేషన్

- కాంగ్రెస్ పట్టణఅధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి
- నామినేషన్ సందర్భంగా పార్టీ శ్రేణులతో సన్నాక సమావేశం

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా ఈ నెల 24న నల్లగొండలో నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పట్టణఅధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డిలు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో నామినేషన్ సందర్భంగా నల్లగొండ నియోజకవర్గ పార్టీ ముఖ్యులతో నిర్వహించిన సన్నాక సమావేశంలో వారు మాట్లాడారు. నామినేషన్ సందర్భంగా ఈనెల 24న ఉదయం 10 గంటలకు నల్గొండ పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహం నుంచి క్లాక్‌టవర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గెలిపించుకున్న విధంగా పార్లమెంట్‌ఎన్నికల్లో రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.ఈ నియోజకవర్గం నుంచి 70 వేలకు పైగా మెజార్టీ తీసుకువస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇచ్చిన హామీని మనమంతా నిలబెట్టుకోవాలన్నారు. మున్సిపల్ వైస్‌చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్దె సుమన్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మెన్ జూకూరి రమేశ్, కాంగ్రెస్ కనగల్ మండల అధ్యక్షుడు గడ్డం అనుపరెడ్డి, మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటచైర్మెన్ భిక్షం యాదవ్, పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్ర మంలో పలువురు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థుల్లో మనోధైర్యం కలిగించాలి

నవతెలంగాణ-నూతనకల్

విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని కలిగించాలని, వారికి కావాల్సినంత మనోధైర్యాన్ని అందించాలని మండల వైద్యాధికారి ఆశ్రిత విద్యార్థుల తల్లిదండ్రులను ఒక ప్రకటనలో కోరారు.ఈనెల 24న ఇంటర్మీడియట్ విద్యార్థుల రిజల్ట్స్ వస్తున్నందున ఇంటర్ పరీక్షలు రాసిన విద్యార్థులలో ఎవరైనా పాస్ అవుతామా, ఫెయిల్ అవుతామా అనే సందిగ్ధంలో ఉన్నట్లయితే అలాంటి వారిని గమనించి వారికి తగినటువంటి సలహాలు, సూచనలు ఇచ్చి వారిలో మనోధైర్యాన్ని నింపి ఆత్మహత్యలకు పాల్పడకుండా కాపాడాలన్నారు.ఎవరిపైనా అయిన అనుమానం వస్తే జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం వారు ఏర్పాటు చేసిన 14416 అనే టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి తెలియజేస్తే వారు ఆ విద్యార్థులకు తగిన సలహాలు, సూచనలు ఇస్తారన్నారు. ఇలా చేసినట్లయితే విద్యార్థులను ఆత్మహత్యల నుండి కాపాడవచ్చన్నారు.

సంత్ నిరంకారి సేవలు అభినందనీయం

- మాజీమంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

సమాజంలో సంత్ నిరంకారి చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమనీ మాజీ మంత్రి ,శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సంత్ నిరంకారి ఆధ్వర్యంలో మానవ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం స్థానిక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.సంత్ నిరంకారి ఆధ్వర్యంలో సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలను ముందు ముందు కూడా కొనసాగించాలన్నారు.అందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. సంత్ నిరంకారి ముఖి కడారు సరళ దేవి మాట్లాడుతూ బాబా బలిదానం సందర్భంగా మానవ ఐక్యత దినోత్సవం లో భాగంగా సంత్ నిరంకార ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రక్తం నరాల్లో ప్రవహించాలి కానీ కాలువల్లో కాదన్నారు.మానవులు ప్రతి ఒక్కరూ ప్రేమ ప్రీతితో సన్మార్గంలో నడిచి సద్భావంతో మెలగాలన్నదే సంత్ నిరంకారీ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్, సంత్ నిరంకారి సభ్యులు కడారు సరళా, నర్సింహారెడ్డి,విద్యాసాగర్, రమాదేవి, శోభ, నిర్మల, అంజలి, రాజేష్ ,హరీష్ తదితరులు పాల్గొన్నారు.



కోదండ రామాలయం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయం , దేవతామూర్తుల విగ్రహాలు, ధ్వజ స్తంభం ప్రతిష్టాపన మహోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా కన్నులపండువగా జరిగాయి.దేవతామూర్తుల విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ అనంతరం దివ్యమంగళరూపాలలో దర్శనమిచ్చిన కోదండ రాముడు, సీతా సమేత లక్ష్మణ, ఆంజనేయ స్వామి వారలను దర్శించుకుని భక్తులు తన్మయత్వం పొందారు. వేద పండితులు ఉప్పల ఫణీంద్ర శర్మ, నెమ్మాని వెంకటరమణమూర్తిల నేతృత్వంలో శ్రీ సీతారామ స్వామివారల ఉత్సవ విగ్రహాలకు శాంతి కల్యాణం జరిపించారు.ఈ వేడుకలలో రాచకొండ రామచందర్ రావు, కొనతం సత్యనారాయణరెడ్డి,రాచకొండ రామన్న,రాచకొండ నాగమాధవ్, స్వామి, భువనగిరి అంజయ్య, మెట్టు వేణుగోపాల్‌రెడ్డి, వెంకటరెడ్డి కొనతం సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వరస్వామి ఆలయ గుడి శంకుస్థాపన

మునగాల : గౌడ కులస్తేందరికి కంఠమహేశ్వర స్వామి ఆశీస్సులు లభించాలని కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కేఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. ఆదివారం నర్సింహులగూడెం గ్రామంలో కంఠమహేశ్వర స్వామి నూతన ఆలయ గుడి శంకుస్థాపన కార్యక్రమంలో అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, అడ్వకేట్ ఉయ్యాల నరసయ్య, గోసుల రాజేష్, రిపోర్టర్ ఉయ్యాల నరసయ్య, పెద్ది నాగరాజుగౌడ్, శ్రీకాంత్‌గౌడ్, స్థానిక గౌడసంఘం పెద్దలు పాల్గొన్నారు.

నామినేషన్‌కు బయల్దేరిన మండల కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నూతనకల్

కాంగ్రెస్ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి నామినేషన్‌కు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి ఆ పార్టీ నాయకులు ఆదివారం భారీగా తరలివెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.తరలివెళ్లిన వారిలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు పసుల అశోక్‌యాదవ్, పగ్గిళ్ల అశోక్ రెడ్డి, కొంపల్లి మల్లారెడ్డి గోరుగంటి రామకృష్ణారావు, గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, లింగాల రామచంద్రయ్య, పాండవుల లింగన్న, మడ్డి లింగయ్య, నాయకులు గుర్రం సత్యనారాయణ, లింగాల వెంకన్న, పసుల వెంకన్న, పసుల రవి యాదవ్,సుధాకర్ యాదవ్, చిర్ర శ్రీనాథ్,అనంతుల వెంకన్న, అనంతుల నాగలింగం,మల్లేష్, జనార్దన్, అబ్బాస్, సోమయ్య, రామకృష్ణ,మనీ, శ్రీను,భాష, రాములు,లింగారెడ్డి పాల్గొన్నారు.



23వ తేదీన ఎన్నికలప్రచారాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి ఎన్నికల ప్రచారంను ఈనెల 23న మోతె,నడిగూడెం, మునగాల మండలాలలో నిర్వహించడం జరుగుతుందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి కటికం సత్తయ్య గౌడ్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన మోతె, నడిగూడెం ,మునగాల మండలాల ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకత ఉందన్నారు.అని అన్నారు.ఈనెల 23న మోతే నడిగూడెం, మునగాల మండలాలలో జరిగే రోడ్డు షోలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రజలకుచ్చిన హామీల నుంచి తప్పించుకునేందుకు ఇలాంటి వార్తల డ్రామాలు మొదలుపెట్టారన్నారు.ఈ సమావేశంలో పార్టీమండల అధ్యక్షులు శీలం సైదులు, తొగరు రమేశ్, పల్లా నర్సిరెడ్డి, సొసైటీ చైర్మెన్లు కందిబండ సత్యనారాయణ, రాంరెడ్డి, సీతారాములు, మండల నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, ఎలక వెంకట్‌రెడ్డి, అనంతల ఆంజనేయులు, వట్టికుటి చంద్రయ్య నాగిరెడ్డి, ఉడుం కృష్ణ, పల్సు మన్సూర్, మీక్కిలినేని సతీష్, ఇంద్రశేఖర్‌రెడ్డి, కొండా వెంకన్న,నలమాదనారాయణరావు,దున్న సుధాకర్, రాంబాబుగౌడ్, వీరయ్య, జగ్గయ్య పాల్గొన్నారు.

భానుడి భగభగ.. వానరాలు విలవిల

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

తీవ్రమైన ఎండల్లో వానరానికి దాహమేసినట్టుంది దాహార్తిని తీర్చుకోవడం కోసం అటు ఇటూ పరుగులు చుట్టుపక్కల నీళ్ల ఎక్కడా కన్పించలేదు. అంతలోనే నిడమనూర్ విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయంలో ఉన్న నీటి కుళాయి వద్దకు బారులు తీరిన వానారాలు ఎండ వేడికి తాళలేక బకెట్లో ఉన్న నీటిని తాగుతూ దాహార్తిని తీర్చుకుంటు కెమెరాకు చిక్కాయి.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

సోమవారం | ఏప్రిల్ 22. 2024 | www.navatelangana.com

పూసల బ్రదర్స్‌కు ఘనసన్మానం

తిరుమలగిరి: ఇటీవల మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని పురస్కరించుకొని మహాత్మాజ్యోతిరావుపూలే రాష్ట్ర అవార్డును అందుకున్న పూసల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోల శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి పసుపులేటి కరుణాకర్‌లను ఆదివారం హైదరాబాదులోని ఎల్బీనగర్ లో తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూసల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేని వెంకటేశ్వర్లు మాట్లాడారు. 30 ఏండ్ల నుండి బీసీ కుల సమస్యలతో పాటు పూసల కులస్తుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న కృషిని గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాత్మాజ్యోతి రావుపూలే రాష్ట్ర అవార్డును అందించడం అభినందనీయమన్నారు. సంచార బిడ్డలను అవార్డుకు ఎంపిక చేసినందుకు ప్రభుత్వానికి వారు ప్రత్యేకత కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి రాష్ట్రంలో ఎంబీసీ జాబితాలో చేర్చి కేంద్రంలో డీఎన్టీ జాబితాలో చేర్చుటకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి అజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి ప్రసాద్, రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నూతన గంటి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

షిరిడీ సాయిబాబా వార్షికోత్సవ వేడుకల కరపత్రం విడుదల

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరం 17వ వార్షికోత్సవం జ్ఞానసరస్వతి దేవి నవమి వార్షికోత్సవం ఆహ్వాన కరపత్రాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం తన నివాసంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 29, 30వ తేదీలలో జరిగే వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మెన్ వనమా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ గాజుల సుకన్య, పన్నాల రాఘవరెడ్డి, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి యాటమధుసూదన్‌రెడ్డి, కోశాధికారి ఉప్పల వెంకటరమణ, సహాయ కార్యదర్శి బాణాల రాంరెడ్డి, వలిశెట్టి స్వప్న, తోనుపునూరి రాంబాబు, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు నోముల గోవిందరాజులు, బండారు వేణుగోపాల్, వీరవెల్లి హరినాథ్, కూరెళ్ల శ్రీనివాస్, పిల్లలమర్రి సునీత, దాచేపల్లి శ్రీనివాస్, దేవరశెట్టి మధుసూదన్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

నల్లగొండ కంచుకోటలో...
'హస్తం' హవా కొనసాగేనా ?

- నల్లగొండ బరిలో అందరూ వ్యాపారులే
- ఎస్సీ,ఎస్టీ,ముస్లిం ఓటర్లే కీలకం

నవతెలంగాణ-నల్లగొండ టౌన్

రైతుల వరప్రదాయని అయిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఉన్న పార్లమెంట్ నియోజకవర్గంగా నల్లగొండకు గుర్తింపు పొందింది. ఒకప్పుడు కమ్యూనిస్టుల కోట అయిన నల్గొండ ఎంపీ స్థానం కాలక్రమేణా కాంగ్రెస్‌కు కంచుకోటగా మారింది. 1952 మొట్టమొదటి సాధారణ ఎన్నికల్లో నల్గొండ స్థానం నుంచి పోటీ చేసిన రావి నారాయణరెడ్డి దేశంలోనే అత్యధికంగా 2,72,280 ఓట్ల మెజారిటీ సాధించి రికార్డు నెలకొల్పారు. ఆ నాడు ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ కంటే అధిక మెజారిటీతో విజయదుంధుభి మోగించి నల్గొండ చరిత్ర పుటల్లోకి ఎక్కింది. దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ్, సూర్యాపేట, నల్గొండ అసెంబ్లీ స్థానాల్లో విస్తరించి ఉన్న నల్గొండ పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉంది. ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఒక్క సూర్యాపేట మినహాయించి ఆరింటిలోనూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు స్థానాలు కాంగ్రెస్ పార్టీకి దక్కడంతో పాటు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి(హుజూర్‌నగర్), కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి(నల్లగొండ) ఈ ఎంపీ స్థానం నుంచి కీలక శాఖల మంత్రులుగా పనిచేస్తున్నారు. దేవరకొండ నుంచి బాలునాయక్ నేనావత్, నాగార్జునసాగర్ నుంచి కుందూరు జయవీర్‌రెడ్డి, మిర్యాలగూడ నుంచి బత్తుల లక్ష్మారెడ్డి, కోదాడ నుంచి నలమాదపద్మావతిరెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేలుగా గెలిచారు.

పార్లమెంట్ అయినా.. అసెంబ్లీ అయినా కాంగ్రెస్‌దే విజయం

నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గంలో పార్లమెంట్ అయినా అసెంబ్లీ ఎన్నికలైనా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఇక్కడి విశేషం. గత 2019 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 44.8 శాతం ఓట్లతో విజయ ఢంకా మోగించి ఎంపీ అయ్యారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆరు ఎమ్మెల్యే స్థానాలతో పాటు అత్యధికంగా 53 శాతం ఓట్లు వచ్చాయి. అంటే బీఆర్ఎస్ పార్టీకి సూర్యాపేట స్థానం దక్కినా, ఆ పార్టీకి నల్గొండ పార్లమెంట్ పరిధిలో వచ్చిన ఓట్ల శాతం కేవలం 33.1 శాతం మాత్రమే. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఇక్కడ వచ్చిన ఓట్ల శాతం 4.5 శాతం ఓట్లే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీజేపీకి వచ్చిన ఓట్ల శాతం 4.9 శాతమే. అంటే బీజేపీ మూడోస్థానానికి పరిమితమైంది.

నల్లగొండ బరిలో అందరూ వ్యాపారులే....

నల్లగొండ పార్లమెంట్ బరిలో మూడు ప్రధాన పక్షాలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల తరపున ఎన్నికల బరిలో దిగిన వారంతా బడా వ్యాపారులే. కాంగ్రెస్ ఎమ్మెల్యే కుందూరు రఘువీర్‌రెడ్డి కాంట్రాక్టరు. బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కూడా కాంట్రాక్టరే. బీజేపీ అభ్యర్థి హోటల్ వ్యాపారం చేస్తున్నారు. ముగ్గురు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఆర్థికంగా బలోపేతులైన కాంట్రాక్టర్లు, వ్యాపారులు కావడం విశేషం. ముగ్గురు బడా వ్యాపారుల మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది.

తండ్రి వారసుడిగా కుమారుడు బరిలోకి...

తండ్రి రాజకీయ వారసత్వాన్ని కొనసాగించేందుకు నల్గొండ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి మొదటిసారి ఎన్నికల బరిలోకి దిగారు. నల్గొండ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జానారెడ్డి కుమారుడు కుందూరు రఘువీర్‌రెడ్డి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. గత 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఈయన దరఖాస్తు చేసుకున్నా, ఇతన్ని కాదని చిన్నకుమారుడు అయిన జయవీర్‌రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. జానారెడ్డి కుమారుల్లో ఒకరు ఎమ్మెల్యే కాగా, మరొకరు తాజాగా ఎంపీ బరిలోకి దిగారు. 25 ఏండ్లుగా రాజకీయాల్లో ఉన్న రఘువీర్‌రెడ్డి టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. కాంట్రాక్టరు అయిన రఘువీర్ మొదటిసారి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. సీనియర్ నాయకుడైన తన తండ్రి జానారెడ్డి నుంచి రాజకీయ పాఠాలు నేర్చుకున్న రఘువీర్‌రెడ్డి ఈ ఎంపీ ఎన్నికల్లో విజయం సాధిస్తారా? లేదా అనేది ఫలితాల వరకు చూడాల్సిందే.

పటేల్ రమేశ్‌రెడ్డికి 'రిక్తహస్తం'....

సూర్యాపేట అసెంబ్లీ టికెట్ కోసం పోటీపడిన పటేల్ రమేశ్‌రెడ్డికి గతంలో ఎంపీ టికెట్ ఇస్తామని ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ హామీ ఇచ్చినా, అతనికి రిక్తహస్తం చూపారు. గతంలో సూర్యాపేట అసెంబ్లీ టికెట్‌ను మాజీ మంత్రి దామోదర్‌రెడ్డికి ఇవ్వగా ఓడిపోయారు. ఎంపీ టికెట్ ఇస్తామనే హామీని గాలికొదిలి జానారెడ్డి పెద్ద కుమారుడైన రఘువీర్‌రెడ్డికి కాంగ్రెస్ టికెట్ ఖరారు చేసింది.

కమలం గుర్తుపై మాజీ ఎమ్మెల్యే పోటీ

బీఆర్ఎస్ నాయకుడైన శానంపూడి సైదిరెడ్డి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు. అనంతరం జరిగిన ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా హుజూర్‌నగర్ నుంచి పోటీ చేసి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతిలో ఓటమి చవిచూశారు. సైదిరెడ్డి ఢిల్లీ వెళ్లి అలా కాషాయం కండువా కప్పుకొని, ఇలా బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. హోటల్ వ్యాపారం చేసే ఈయన మొదటిసారి పార్లమెంట్ బరిలో నిలిచారు.

బీఆర్ఎస్ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డి

నల్గొండ ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఆ పార్టీ నాయకుడు, కాంట్రాక్టర్, రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన కంచర్ల కృష్ణారెడ్డి పోటీ చేస్తున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీలో పనిచేసిన ఈయన రాష్ట్ర పార్టీ నాయకుడిగా ఉంటూ అనూహ్యంగా ఎంపీ టికెట్ పొందారు. ఈయన సోదరుడు కంచర్ల భూపాల్‌రెడ్డి గతంలో నల్లగొండ ఎమ్మెల్యేగా పనిచేశారు.

ఎస్సీ,ఎస్టీ,ముస్లిం ఓటర్లే కీలకం

నల్లగొండ ఎంపీ నియోజకవర్గంలో ఎస్సీ,ఎస్టీ, ముస్లిం, క్రైస్తవ ఓటర్లే కీలకంగా ఉన్నారు. వీరే ఎన్నికల్లో విజయాన్ని శాసిస్తారు. పార్లమెంట్ నియోజకవర్గంలో ఎస్సీ ఓటర్లు 17.5 శాతం, ఎస్టీ ఓటర్లు 15.5 శాతం, ముస్లిం ఓటర్లు 7.1 శాతం, క్రిస్టియన్లు ఒకశాతం ఉన్నారు. అంటే మొత్తం కలిపి 41.1 శాతం మంది బలహీన, మైనారిటీ వర్గాలు ఉండటంతో కాంగ్రెస్‌కు లభిస్తుందని చెప్పొచ్చు. కీలక ఓటర్లు అయిన ఎస్సీ,ఎస్టీ, ముస్లింలు నివాసముంటున్న ప్రాంతాలపై అభ్యర్థులు దృష్టి సారించి ఓట్ల వేట సాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభావం ఎక్కువగా ఉన్న నల్గొండ ఎంపీ స్థానంలో ఉన్న ఆ పార్టీకి ఉన్న ఇద్దరు కీలకమంత్రులు, ఎమ్మెల్యేల బలం ఈ ఎన్నికల్లో ఏమేర ప్రభావం చూపిస్తుందో..గతంలో కొనసాగిన హస్తం హవా ఈ ఎన్నికల్లో కొనసాగుతుందా? నల్లగొండ ఓటర్ల తీర్పు ఎలా ఉంటుందనేది జూన్ 4వతేదీ ఎన్నికల ఫలితాల వెల్లడి వరకు వేచిచూడాల్సిందే.

ఫోన్ ట్యాపింగ్ భాస్కర్‌రావుపై విచారణ జరపాలి

- అభివృద్ధి చేసి ఉంటే.. బహిరంగ చర్చకురా
- సవాల్ విసిరిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు స్కైలాబ్ నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఫోన్ ట్యాపింగ్‌తో అక్రమాలకు పాల్పడిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావుపై విచారణ జరపాలని, మిర్యాలగూడ నియోజకవర్గంలో గత పది సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చేశానని చెప్పుకుంటున్న భాస్కర్ రావు చేసిన అభివృద్ధి ఏమి లేదని, అభివృద్ధి చేసి ఉంటే.. బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు దీరావత్ స్కైలాబ్ నాయక్ సవాల్ విసిరారు. ఆదివారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భాస్కర్ రావు ఫోన్ ట్యాపింగ్ చేయించి అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపించారు. మిర్యాలగూడలో రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు, అధికారులకు సుమారు 150 మంది ఫోన్ టాపింగ్‌తో బెదిరించి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఫోన్ టాపింగ్‌తో ఒక డివిజన్ స్థాయి అధికారిని బెదిరించి పనులు చేయించుకున్నారని, ఒక రైస్ మిల్లర్‌ను బెదిరించి రూ.2 కోట్లు తీసుకున్నారని ఆరోపించారు. వైదేహి వెంచర్‌లో ప్రభుత్వ భూమి ఉన్న విషయం వాస్తవం కాదా ? బీసీ నాయకుడిని బెదిరించి సంతకాలు పెట్టించుకున్న విషయం వాస్తవం కాదా ? అని ప్రశ్నించారు. కేసీఆర్ బస్సు యాత్ర మిర్యాలగూడ నుంచి ప్రారంభిస్తున్నారని ఏ మొహం పెట్టుకొని మిర్యాలగూడకు వస్తున్నారని ప్రశ్నించారు. జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు రఘువీర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

మిషన్ భగీరథ నీళ్లు రాక ఇబ్బందులు..!

- మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం
- ఆరు గ్రామాలకు తాగునీళ్లు బంద్
- పంట పొలాల మీదుగా పగిలిన భగీరథ పైపులైన్లు
- శాశ్వత పరిష్కారం చూపాలని వినతి

నవతెలంగాణ-పెద్దవూర



మిషన్ భగీరథ అధికారుల అలసత్వం, కాంట్రాకటర్ల నిర్లక్ష్యం, కారణంగా పెద్దవూర మండలంలో మిషన్ భగీరథ పైపు లైన్లు పంట పొలాల నుంచి వేయడంతో అవి తరచూ పగిలి పోతున్నాయి. భూగర్భ జలాలు అడగంటడంతో బోర్లు వట్టిపోతున్నాయు. దాంతో రైతులు తమ పంట పొలాలను కాపాడుకునేందుకు కొత్తగా బోర్లు వేస్తున్నారు. ఈ క్రమంలో పంట పొలాల మీదుగా కొత్తగా బోర్లు వేసి పైపు లైన్లు వేసే క్రమంలో మిషన్ భగీరద పైపులైన్లు పగిలి పోతున్నాయి. ఈ నెల 20 పర్వేదుల నుంచి నాయిన వాణికుంటే గ్రామానికి వేసిన పైపు లైన్లు నాయిన వాణికుంట తండా సమీపంలో పగిలి పోయాయి. తాండకు చెందిన ఓ రైతు తన పంట పొలానికి బోరు వేసి పైపు లైన్ వేసుకుంటున్న క్రమంలో మిషన్ భగీరద పైపు లైన్లు పగిలి పోయాయి. దాంతో మండలం లోని పాత జయరాం తండా, కొత్త జయరాం తండా, పర్వేదుల, నాయినా వాణికుంట కుంట, నాయిన వాని కుంట తాండకు గత మూడు రోజులుగా ఈ ఐదు గ్రామాల్లో నీళ్లు రావడం లేదు. గ్రామంలో పంచాయతీ బోరు పనిచేయడం లేదు. చేతి పంపులు పనిచేయడం లేదు. అంతే గాక చేతి పంపులు చేయక ముందే చేసినట్లు గ్రామస్తుల నుంచి మరమ్మతులు చేసామని కార్యదర్శి సంతకాలు తీసుకున్నారని, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనికి గాను శాశ్వత పరిష్కారం చూపాలని, పంట పొలాల మీదుగా మిషన్ భగీరథ నీటీ పైపు లైన్లు సంభందిత అధికారులు వేయడంతో తాగునీటికి ఇంత ఇబ్బంది కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో పంచాయతీ బావుల నుండి నీటిని సరఫరా చేస్తున్నారు. అలాంటి అవకాశం లేని గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నీటి సమస్యను తీర్చాలని, తరచూ పైపు లైన్లు పగలకుండా తగిన విదంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.

-సాయత్రం వరకు మరమ్మ త్తులు చేపట్టి భగీరద నీటిని అందిస్తాం: మిషన్ భగీరథ ఏఈ.. పంకజ్

పర్వేదుల లైన్ నాయిన వాణికుంట తండా వద్ద పగిలి పోయింది. అక్కడకాంట్రాక్టర్ పనులు నాశిరకంగా చేయడం, ఆరు అడుగులలోతులో వేయాల్సిన పైపు లైన్ ఫీటున్నరలోతులో వేయడం వల్ల తరచూ పైపు లైన్ పగిలి పోతుంది. రైతులు పంట పొలాలలో పనులు చేసుకునేటప్పుడు భగీరద పైపు పగిలి పోతున్నాయి. దానివల్ల మూరోజులుగా రోజులుగా నీళ్ల రావడం లేదు పైపు లైన్‌ను బాగుచేసి సాయత్రం వరకు నీటి సరఫరా అందిస్తాం.

భువనగిరి కోటపై ఎర్రజెండా ఎగరాలి

నవతెలంగాణ-నకిరేకల్

భువనగిరి కోటపై ఎర్ర జెండా ఎగిరేలా సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు సంఘటితంగా పనిచేసి ప్రజలను చైతన్యం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు. ఆదివారం మండలంలోని మంగళపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) భువనగిరి నియోజకవర్గ పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం ప్రజల సంక్షేమం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే జహంగీర్‌ను గెలిపించుకోవడం వల్ల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఎన్నికల్లో బూర్జువా పార్టీలు అధికారంలోకి వచ్చేందుకు ప్రజలను డబ్బు, మద్యంతో ప్రలోభ పెట్టి మోసం చేస్తున్నారన్నారు. ప్రజలను చైతన్యం చేసి మోసం చేస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పి ప్రజల పక్షాన ప్రశ్నించే ఎర్రజెండా అభ్యర్థులకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, మండల కమిటీ సభ్యులు కొప్పుల అంజయ్య,



పార్టీ శాఖ కార్యదర్శి మర్రి బక్కయ్య, సీనియర్ నాయకులు దోరేపల్లి ఎల్లయ్య, మర్రి ఎల్లయ్య, బోస్క యేసు పాల్గొన్నారు.

స్నేహితురాలి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

తమతో కలిసి చదువుకున్న స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలబడ్డారు చిట్యాల పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల 1995-96 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు. వివరాల్లోకి వెళితే చిట్యాల పట్టణానికి చెందిన కసిరెడ్డి ప్రభ తన కూతురు శ్రీజ వివాహం నిశ్చయమైంది. ఇందుకుగాను ప్రభతో కలిసి చదువుకున్న స్నేహితులు ఆర్థిక తోడ్పాటు అందించేందుకు ముందుకొచ్చారు. వారంతా కలిసి సేకరించిన రూ.26500 నగదును తమ స్నేహితురాలు కూతురు వివాహానికి గాను అందించారు. అలాగే ఇంటర్మీడియట్ స్నేహితులు కూడా రూ.68964 లు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో మూడ వెంకటాద్రి, అమరోజు దయానంద్, జొర్రిగల జ్యోతి, పెద్దగోని మాధవి, మూడ ఉమారాణి, రేపాక సత్యనారాయణ, జమండ్ల నర్సిరెడ్డి, ఎ.భాగమ్మ, గుంటోజు అనంతాచారి, ఎస్ సుజాత, జి.వెంకన్న, జి.ప్రభావతి, ఎన్. జ్యోతి, జయమ్మ, ఎం.కుమార స్వామి, అనిత, లింగయ్య, వినయ్, పరమేష్, రాఘవరెడ్డి, వరప్రసాద్, పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE VII METROPOLITAN MAGISTRATE CUM JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT : AT HAYATHNAGAR
O.S.No. 401 of 2023

Between:
Sangireddy Ravinder Reddy .. Plaintiff
AND
Pekka Maraiah .. Defendant

To
Pekka Maraiah, S/o Bikshmaiah, Aged about 56 years, Occ: Agriculture, R/o Jonnagaddal agudem village, Thirparthi Mandal, Nalgonda District.

SUMMONS FOR APPEARANCE

It is submitted that the above named Plaintiff filed the above Suit for recovery of money, for which, several times summons were sent by Court and registered post, but you are avoiding to receive the same. Therefore, the Hon'ble Court ordered to publish the summons against you in the Daily News Paper for your appearance before the above Court on 09-05-2024 at 10.30 a.m., by person or through instructed Advocate, failing which the matter will be heard in your absence and pass accordingly.

// BY ORDER OF THE COURT //
K. MADHAVA REDDY
J. NARENDER REDDY
Advocates,
Plot No.34, Prajya Gulmohar, Kuntloor, Hayathnagar, Ranga Reddy District. Cell No. 8686079988

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT NALGONDA
O.S.NO. 128 OF 20219

BETWEEN:-
Cherukula Bixamamma and others ...Plaintiff
And
Kanugula Venkataiah and others ...Defendants

NOTICE TO DEFENDANT NO.5

To,
Kanduri Uma Maheshwari W/o Jagadeeshwar Reddy, Age: 40 years, Occ: House wife, R/o H.No. 3-2-166, Shathavahana Nagar, Kurmedu village Chintapally Mandal, Nalgonda District.

Take notice that in the above case, the plaintiff had filed suit for partition and separate possession against all defendants, the case is posted on: 3-5-2024, for your appearance before the Hon'ble court. Hence you are hereby directed to appear before the Hon'ble Senior civil judge court at Nalgonda, without fail on: 3-5-2024, at 10:30 a.m., personally or through advocate, failing which the matter will be decided in your absence as per law.

//BY ORDER OF THE COURT//
MOHD.RIAZUDDIN M.A., LL.B.
G.N.S.PRASAD B.Sc, LL.B.,
Advocates, NALGONDA.
Date: 21-4-2024,
Nalgonda.

వరికి బోనస్ లేనట్టే..!



- జారీకాని మార్గదర్శకాలు

నవతెలంగాణ-నల్లగొండ టౌన్

వరి పంటకు ఇస్తామన్న బోనస్ ఈ సీజన్‌కు ఇవ్వలేమని రాష్ట్ర సర్కార్ చేతులెత్తేసింది. వచ్చే వానాకాలం సీజన్ నుంచి అమలుచేస్తామని సీఎం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనతో నల్లగొండ ఉమ్మడి జిల్లా రైతులు నిరాశకు గురవుతున్నారు. అయితే ఆగస్టు 15వ తేదీ నాటికి 2లక్షల రూపాయల వరకు పంట రుణాలను మాఫీచేస్తామని హామీ ఇవ్వడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. నవంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలతో పాటు రైతులకు 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ అమలుచేస్తామని హామీ ఇచ్చింది. ఆ మేరకు రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. డిసెంబరు 7న ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని సీఎం ప్రకటించారు. కానీ కొన్నింటిని మాత్రమే అమలు చేశారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రమంతటా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారు. రూ.500కే వంట గ్యాస్ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఇంకా ఈ పథకం కింద మహిళలకు నెలకు 2,500 రూపాయలు ఇవ్వాల్సి ఉంది. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నారు. ఇందిరమ్మ పథకం కింద నియోజకవర్గానికి 3 వేల ఇళ్లు కేటాయించారు. యువవికాసం ఇంకా అమల్లోకి రాలేదు. చేయూత పథకం కింద పెంచిన పింఛన్లు అమలుకు నోచుకోలేదు. ప్రధానంగా రైతు భరోసా పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయం ఎకరానికి రెండు సీజన్లకు కలిపి 15 వేలు, కౌలు రైతులకు 15 వేలు, రైతు కూలీలకు 12 వేలు. 2 లక్షల రూపాయల వరకు పంట రుణాల మాఫీతో పాటు వరి పంటకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు బోనస్ ఇవ్వలేదు.

జారీకాని మార్గదర్శకాలు....

కాంగ్రెస్ గద్దెనెక్కి సరికి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. అప్పుడు ప్రభుత్వం క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తుందని అంతా భావించారు. కానీ ప్రభుత్వం రైతుబంధు ఇచ్చేందుకే నానాతంటాలు పడింది. ఆ సీజన్‌లో కాకపోయినా యాసంగి సీజన్‌లో పండించిన ధాన్యానికి బోనస్ ఇస్తుందని అంతా ఆశించినా బోనస్ ప్రకటించలేదు. కనీసం ఎన్నికలు పూర్తయిన తర్వాతనైనా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలుకేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించిన రైతులకు బోనస్ ఇస్తుందని రైతులు భావించారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సందర్భంగా ఆయా బహిరంగసభల్లో ఈ సీజన్‌లో వరి పంటకు బోనస్ ఇవ్వలేమని స్పష్టం చేశారు. వానాకాలం సీజన్ నుంచి వరి పంటకు బోనస్ అందజేస్తామని ప్రకటించారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలుచేయడంతో గద్దెనెక్కిన తర్వాత వాటిని అమలు చేసేందుకు బడ్జెట్ లేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 5లక్షల కోట్లకు పైగా అప్పులు కాగా, వాటి వాయిదాల చెల్లింపులకే ప్రభుత్వం అపసోపాలు పడుతున్నది. బడ్జెట్ అంచనాలకు మించి ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలంటే భారీగా బడ్జెట్ కావాల్సి ఉంటుంది. ఆగస్టు 15లోగా 2 లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేస్తామని ప్రకటించినప్పటికీ సాధ్యం అవుతుందా అనే సందేహాలు మొదలయ్యాయి. ఇప్పటివరకు దానిపై ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదు. గడిచిన 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు తీసుకున్న పంట రుణాలను మాఫీ చేస్తారా, అంతకు ముందు రైతులు ఆయా బ్యాంకులకు బకాయిపడ్డ రుణాలను కూడా మాఫీ చేస్తారా అనే విషయమై ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయలేదు. గత ప్రభుత్వం లక్ష రూపాయల వరకు రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చి చివరలో అమలులోకి తీసుక వచ్చింది. ఎన్నికల షెడ్యూల్ వచ్చేనాటికి కేవలం సగం మంది రైతులకే రుణమాఫీ చేసింది. ప్రస్తుతం గడిచిన ఆర్థికసంవత్సరంలో తీసుకున్న పంట రుణాలతో పాటు పాత పంట రుణాలను కూడా మాఫీ చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మొత్తంగా వరి పంటకు బోనస్‌పై పెట్టుకున్న ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లినప్పటికీ, ఆగస్టు 15లోగా రుణ మాఫీ చేస్తామన్న ప్రకటనపై రైతులు ఆశలు పెంచుకున్నారు.

సివిల్స్‌లో ఇంటర్వ్యూ విధానాన్ని ఎత్తివేయాలి



- ఇంటర్వ్యూ విధానం వల్ల ఓబీసీలకు అన్యాయం: జాజుల లింగంగౌడ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర ప్రభుత్వం నిర్వహించే సివిల్స్ పరీక్షల్లో ఇంటర్వ్యూ విధానాన్ని ఎత్తివేయాలని, దీనివల్ల ఓబిసిలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ఐదు రోజుల క్రితం విడుదల చేసిన యూపీఎస్సీ పరీక్ష ఫలితాలలో అనన్య రెడ్డికి రాత పరీక్షలో 875 మార్కులు రాగా ఇంటర్వ్యూలో 190 మార్కుల వేశారని ఆమె జాతీయ స్థాయిలో మూడో ర్యాంకు సాధించిందని అన్నారు. అదే ఓబీసీ వర్గాలకు చెందినటువంటి ఐశ్వర్యం ప్రజాపతి అనే విద్యార్థికి రాత పరీక్షలో 890 మార్కులు వచ్చాయని కానీ ఇంటర్వ్యూలో కేవలం 154 అతి తక్కువ మార్కులు మాత్రమే వేశారని బీసీల పట్ల పక్షపాత ధోరణి స్పష్టంగా కనబడుతోందని అన్నారు. ఇలా ఎంతోమంది ఓబీసీలు రాత పరీక్షలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరుస్తున్నా కావాలనే ఓబీసీలకు ఇంటర్వ్యూలో తక్కువ మార్కులు వేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, జానపాటి రవి, శేఖర్, ఈశ్వర్ పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. పట్టణంలోని శ్రీ ఉమా మహేశ్వర దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచార వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల పేదలకు ఉపయోగ పడుతున్నాయన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పనిచేసి రఘువీర్ రెడ్డికి అత్యధిక మెజార్టీ తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో అభ్యాసక పరిచయ కార్యక్రమం

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ టి.వెంకట రమణ అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం లెర్నింగ్ సపోర్ట్ సెంటర్‌లో 2023-24 డిగ్రీ ప్రథమ సంవత్సరానికి గాను ప్రవేశం పొందిన విద్యార్థులకు అభ్యాసక పరిచయ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లెర్నింగ్ సపోర్ట్ సెంటర్ కోఆర్డినేటర్ యన్ కోటయ్య మాట్లాడారు. అంబేద్కర్ యూనివర్సిటీకి న్యాక్ ఏ గ్రేడ్ రావడంతో పాటు ఉన్నత విద్యలో మెరుగైన ఫలితాలను సాధిస్తూ క్యూఆర్ కోడ్‌తో టెక్నాలజీ కలిగిన సర్టిఫికెట్స్‌ను అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ ఈ రామిరెడ్డి, కౌన్సిలర్స్ పి. ప్రభాకర్ రావు, వెంకటేశ్వర్లు, అహ్మద్ పాషా, లక్ష్మణ్, వెంకన్న, విద్యార్థులు పాల్గొన్నారు.